నవతెలంగాణ 9వ వార్షికోత్సవం

అనుదినం జనస్వరం
నల్లగొండ జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ADVT Feature

నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం కింద 60వేల ఎకరాల సాగు లక్ష్యం
- బస్సు డిపోను పునరుద్ధరిస్తాం
- నవతెలంగాణ దినపత్రిక సమాజానికి దిక్సూచి
- నవతెలంగాణతో ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గంలో సాగుకు అధిక పాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా నిర్మిస్తున్న బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికావొచ్చిందన్నారు. 60వేల ఎకరాల సాగు విస్తీర్ణం లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కింద కుడి, ఎడమ కాల్వలు నిర్మించాల్సి ఉందన్నారు. నార్కట్‌పల్లిలోని ఆర్టీసీ బస్సు డిపోను పునరుద్ధరిస్తామన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వీరేశంతో ముఖాముఖి...

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మిగతా 4,5లో



అనుదినం... జనస్వరం.. నవతెలంగాణ

- కార్మిక, కర్షక, ఉద్యోగులకు బాసటగా
- నూతన సాంకేతికతో..సరళమైన భాషలో

ఎండి.సాదత్‌అలీ, నవతెలంగాణ

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా అనుదినం ప్రజల గొంతుకై జనస్వరం వినిపిస్తున్న నవతెలంగాణ దినపత్రిక. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నిత్యం ప్రజల పక్షాన ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా నిలుస్తుంది. ప్రజల కోసం ప్రజల గొంతు కాగా తొమ్మిది సంవత్సరాల క్రితం నూతన తెలంగాణ రాష్ట్రంలో. ప్రజల కోటి ఆశలను, ఆశయాలను నెరవేర్చే విధంగా స్థాపించబడ్డ నవ తెలంగాణ ప్రజల ఆదరణతో 9 వసంతాలు పూర్తిచేసుకుంది. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజల ఆకాంక్ష మేంంరకు అక్షర మేధో మథనం చేసే అంకితభావం కలిగిన, నిబద్ధత కలిగిన సిబ్బందితో దినదినం అభివృద్ధి చెందుతూ ప్రజల ఆధారాభిమానాలను పొందుతుంది.

స్వయం శక్తితో సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కార్మికులకు, సహాయమే పరమావధిగా వ్యవసాయం చేస్తున్న కర్షకులకు, ప్రజల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తున్న ఉద్యోగులకు బాసటగా నవ తెలంగాణ దినపత్రిక నిలుస్తుంది. కార్మికుల హక్కులు, కాపాడే విధంగా శ్రామిక శక్తికి అండగా నిలుస్తుంది. కర్షకులు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర, సాగులో ఉన్న కష్టనష్టాలను వెలిగెత్తి చాటుతుంది నవతెలంగాణ. మార్కెట్లో పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, నిస్సందేహంగా ప్రజల ముందు ఉంచుతున్న ప్రజల గొంతుక నవతెలంగాణ. కార్మికుల ఉద్యమాలు, కర్షకుల ఆందోళనలు, ఉద్యోగుల మనోభావాలను ఎప్పటి కప్పుడు ప్రచురిస్తూ ప్రజా ఆదరణ పొందుతుంది.

నూతన సాంకేతికతో.. సరళమైన భాషలో...

నూతన సాంకేతికతో. సరళమైన శైలిలో సామాన్యు లకు సైతం అర్థమయ్యే విధంగా భాషలో నిత్యం ప్రజల ముందుకు వస్తోంది. కవులు, కళాకారులు, మేధావుల ఆలోచనను వారి భావ సారూప్యతను ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది. ప్రతి ఇంట వేకువ పంటై ఉదయాన్నే తలుపు తడుతుంది. పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి సోషల్ మీడియా రంగంలో నవ తెలంగాణ ఈ పేపర్‌సులువైన విధానాలతో ఆకర్షణీయంగా అందరికీ అందుబాటులో నిలుస్తుంది. విద్య, వైద్య ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ఎప్పటి కప్పుడు తాజా సమాచారంతో నవ తెలంగాణ వెబ్‌సైట్‌లో అండగా నిలుస్తుంది.





దినదినాభివృద్ధి చెందుతున్న.. చెరువుగట్టు దేవస్థానం

శైవ క్షేత్రాల్లో మొదటిది.. చెర్వుగట్టు దేవస్థానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల పరిధిలోగల చెరువుగట్టు గ్రామంలో వెలసిన-శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తులతో కళకళలాడుతోంది. ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలకు 5 లక్షల పైగా భక్తులు రావడం సర్వసాధారణమైతే. ప్రతి నెల జరిగే అమావాస్య జాతరకు లక్షకు పైగా భక్తులు రావడం విశేషం. జిల్లాలోని శివ దేవాలయాల్లో మొట్టమొదటిది. నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం త్రేతాయుగం కాలంనాటిది. భక్తుల సకల అభీష్టాలు నెరవేరుతాయని నమ్మకంతో ఐదు లక్షలకు పైగా భక్తులు దైవదర్శనం చేసుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుండి ఇక్కడికి చేరుకుంటారు. ఈ ఆలయంలో 100 సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. సహజంగా అన్ని దేవాలయాల్లో శివరాత్రి రోజు కల్యాణం గుతుంది. కానీ ఈ క్షేత్రంలో మాఘమాసం శుద్ధసప్తమి(నేప్తమి) రోజున కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది.

ఈ క్షేత్రమహాత్యం: పరశురాముడు 21 మార్లు భూప్రదక్షిణ చేసి క్షత్రియని వాడు కనిపించకుండా చంపివేసి భూమండలమంతా బ్రహ్మ మానవ క్షేత్రాలలో శివలింగ ప్రతిష్ఠ చేసి క్షేత్రం నందు కొన్ని లక్షల సంవత్సరాల తన తపశక్తిని శివలింగానికి ధారపోసి విశ్రాంతి కోసం పాటుపడును. అట్టి పరశురాముడు తాను తలపెట్టిన 103 శివలింగాల్లో చివరిగా ఈ క్షేత్రమును ప్రతిష్ఠించి తపోనిష్ఠతో ఎన్ని లక్షల సంవత్సరాలు తపస్సు చేసిన శివుడు ప్రత్యక్షం కానందున ఆగ్రహించి ఆ శివలింగంపై తన పరిషవు (గండ్రగొడ్డలి)తో కొట్టెను అప్పుడు శివుడు సాక్షాత్కరించెను. ఇన్నాళ్ళ నీవు తపస్సు చేసిన ఈ క్షేత్రం సుప్రసిద్ధ క్షేమ క్షేత్రాల్లో ఒకటై ప్రకాశించును ఇచ్చట ఇప్పటినుండి. కలియుగాంతం వరకు నేను నిలిచి ఉండి భక్తుల యొక్క చిరకాల వాంఛితములను నెరవేరచుండునని వాగ్దానం చేసినట్టు కథనాలు ఉన్నాయి. ఆనాటి నుండి క్షేత్రం సుప్రసిద్ధ క్షేత్రంగా వెరిజల్లుతుంది.

ఈ క్షేత్రంలో గల దర్శనీయ స్థలాలు..

రామలింగేశ్వర స్వామి మూలవిరాట్

శ్రీ రామలింగేశ్వర స్వామి నిలిచిన కొండపైన అన్ని లింగము ల వలె



గుండ్రముగా కాకుండా జడల మాదిరిగా ఎత్తు పల్లములుగా ఉండి విశేషమైన మోక్షప్రదాతగా వెలుగుచుండును. దీంతో భక్తులు జడలు పెంచుకొని ఇక్కడికి రావడం విశేషం.

స్వామి వారి పాదాలు :

ఈ క్షేత్రం విచ్చేసిన భక్తులు గుండంలో స్థానమాచరించి పూర్వం నుండి ఏర్పడి ఉన్న స్వామివారి పాదములను దర్శించుకున్నచో భక్తులకు స్వప్నంలో స్వామివారు సాక్షాత్కరించి వారి బాధ నివారణ మార్గములు తెలియజేస్తారని నమ్మకం.

ఆంజనేయస్వామి :

కొండపై గల శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుంటే భూత, ప్రేత, పిశాచములతో బాధపడుతున్న బక్తులు మండలం (40) రోజులు శ్రీస్వామివారికి ప్రదక్షిణలు జరిపితే వారి యొక్క బాధలు తొలగుగునని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఎల్లమ్మ పూజలు జరిపినట్లయితే సంతానం. లేని వారికి సంతానం కలుగుతుందని కథనాలూ ఉన్నాయి.

మూడు గుండ్లు:

ఈ క్షేత్రంపై దర్శనీయమైన స్థలాల్లో ముఖ్యమైందిగా మూడుగుండ్లపైన ఒక లింగం కలదు. ఆ లింగమును దర్శించడానికి చిన్నమూడు గుండ్లు: ఈ క్షేత్రంపై దర్శనీయమైన స్థలాల్లో ముఖ్యమైందిగా సునాయంగా దర్శించుకోగలరు. భక్తిభావం కాకుండా చెడుద్దేశంతో వెళ్లిన వారు ఇరుకైన మార్గం కలదు. భక్తి భావం గల ఎంతటి లావుపాటి వ్యక్తులైన సునాయసంగా వస్తారు. భక్తి లేకుండా వస్తే మధ్యలో చిక్కుకుని బాధపడుదురు అపరిశుభ్రంగా వెళ్ళు స్త్రీ పురుషులను తేనేటీగలు వారిని తరిమికొడుతాయని చెప్పుకుందురు.

గోగర్భం :

ఈ క్షేత్రంపై సహజ సిద్ధంగా ఏర్పడిన గో గర్భంలో కాలాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ నీళ్లు ఉంటాయి. ఈ నీటితో పూర్వం స్వామి వారికి అభిషేకం చేసేవారని కథనాలున్నాయి ఇది గోవు ఆకృతి కలిగి ఉన్నందున దానికి ఆ పేరు వచ్చింది. భక్తులు స్వామివారికి అభిషేక జలం కలిపి భక్తులు తీసుకుని వెళ్లి పంట పొలాలపై చీడపురుగుల నివారణకు ఉపయోగిస్తారు. ప్రతిఫలంగా వారు పండించిన పంటలను ముందుగా స్వామి వారికి మొక్కుబడిగా తీర్చుకుందురు.


అగ్నిగుండాలు:

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా అగ్ని గుండాలు నిర్వహిస్తారు.స్వామి వారి అగ్నిగుండాలు నిర్వహించేటప్పుడు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ అగ్నిగుండాలు తొక్కడంతో శరీరం నుండి రుగ్మతలు పోతాయని నమ్మకం.

భక్తులకు కావలసిన సౌకర్యాలు సమకూరుస్తున్నాం: ఆలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ కుమార్

అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు కావలసిన సకల సౌకర్యాలను దేవాదాయశాఖ తరఫున ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ కుమార్ నవ తెలంగాణతో పేర్కొన్నారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు ప్రతి నెల జరిగే అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ అధికారులతో పాటు పోలీస్ శాఖ, ఇతర శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

పచ్చని పైర్లతో మూసీ ఆయకట్టు కళకళ





నవతెలంగాణ-కేతేపల్లి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద ప్రాజెక్టుగా ఉన్న మూసీ జలాశయం ఆయకట్టు భూములకు కల్పతరువుగా మారింది. 1954వ సంవత్సరంలో ప్రారంభమైన మూసీ ప్రాజెక్టు పనులు 1963లో పూర్తి అయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రధాన కుడి, ఎడమ కాలువల పరిధిలో 42 వేల ఎకరాల భూములకు సాగునీరు అందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకొని కుడి ఎడమ కాలువలను నిర్మించారు. అయితే ఈ ప్రాజెక్టు రిజర్వాయర్లో పూడిక పేరుకుపోతుండడంతో రిజర్వాయర్ నీటి నిలువ సామర్థ్యం ఏటేటా తగ్గుముఖం పడుతోంది.

దీంతో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా గత పదిఏండ్ల క్రితం నిర్వహించిన హైడ్రో గ్రాఫిక్ సర్వేలో సుమారు ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని అధికారులు అంచనా వేశారు. దీంతో 42వేల ఎకరాల ఆయకట్టును 30,000 ఎకరాలకు కుదించారు. ప్రాజెక్టు ప్రధాన కుడి కాలువ కింద కేతపల్లి, మాడుగుల పల్లి, తిప్పర్తి, వేములపల్లి మండలాలలోని పలు గ్రామాల మీదుగా ప్రవహిస్తూ మిర్యాలగూడ మండలంలోని తడకమల్ల వద్ద నాగార్జున సాగర్ కాలవలో కలుస్తుంది. ఎడమ కాలువ సూర్యాపేట చివ్వెంల పెన్పహాడ్ మండలాలలో ప్రవహిస్తూ 16వేల ఎకరాల భూములకు సాగునీరు అందిస్తుంది. ప్రధాన కూడికల పరిధిలో 14 వేల ఎకరాల భూములు సాగువుతున్నాయి అయితే గడిచిన పది సంవత్సరాల నుంచి వర్షాకాలం ప్రారంభంలోనే మూసి ప్రాజెక్టు నిండుతుండడంతో రెండు పంటలకు ఈ ప్రాజెక్టు సాగునీటిని అందిస్తుంది. దీంతో రాష్ట్రంలో కరువు దుర్భిక్ష పరిస్థితి నెలకొంటున్న మూసి ప్రాజెక్ట్ ఆయకట్టులో మాత్రం పచ్చని పైర్లతో అన్నదాతలు తమ భూములను సాగు చేసుకుంటూ ఆర్థికంగా బలపడుతున్నారు. శిథిలావస్థలో ఉన్న డ్యాం తలుపులను, ప్రధాన కాలువలను గత ఐదేళ్ల నుంచి దశలవారీగా సుమారు రూపాయలు 18 కోట్ల వ్యయంతో ఆధునికరించారు. ప్రధాన కాలుల వరకే మరమ్మత్తులు చేయడం వల్ల, డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లు తదితర పంట కాలువలు శిథిలావస్థలోనే ఉన్నాయి.

దీంతో చివరి ఆయకట్టుకు సాగునీటిని అందించడం నీటిపారుదల శాఖ సిబ్బందికి ఇబ్బందిగా తయారవుతుంది. నీటి నిర్వహణను పర్యవేక్షించేందుకు కోసం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 118 మంది సిబ్బంది ఇక్కడ నియమించారు అయితే నీటిపారుదల శాఖలో ఏర్పడే కాళీలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం వలన నేడు కేవలం 17 మంది రెగ్యులర్ సిబ్బంది, 17 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందికే మూసి ప్రాజెక్టు పరిమితమైంది. దీంతో నీటి నిర్వహణను పర్యవేక్షించడం ఇబ్బంది కరిగా తయారవుతుంది. మూసి ప్రాజెక్టు ను కృష్ణ గోదావరి నదుల నీటితో త్రివేణి సంగమంగా మార్చుతామని పాలకులు ఎన్నికల ముందు ఇచ్చే హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయి.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ ద్వారా గోదావరి జలాలను ఎస్ఎల్బీసీ ద్వారా కృష్ణా జలాలను ఈ ప్రాజెక్టులోకి చేరవేసి త్రివేణి సంగమంగా మార్చితే ఈ ప్రాంత రైతులకు మూసి ప్రాజెక్టు ఎల్లవేళలా సాగునీటిని అందిస్తుందని ఈ ప్రాంత రైతులు అభిప్రాయపడుతున్నారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తున్నాం: చంద్రశేఖర్ డీఈ మూసి ప్రాజెక్టు



మూసి ప్రాజెక్టు కుడి ఎడమ కాలువ ల క్రింద ప్రస్తుతం 30000 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తున్నాం. మొత్తం డ్యాం పరిధిలో 17 మంది రెగ్యులర్ సిబ్బంది 17 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందితో మొత్తం 34 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండటంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నాము.

నల్లగొండ జిల్లా ... పర్యాటక వనరుల ఖిల్లా







● వ్యవసాయ జిల్లాగా ప్రసిద్ధి...వరి, పత్తి అధికంగా సాగు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లా సాగునీటి వనరులకు, పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందినది జిల్లాలో ఎక్కువగా ఇక్కడి రైతులు వ్యవసాయ రంగం పైనే ఆధారపడి జీవిస్తుంటారు. ప్రధానంగా పంటలు పండిస్తారు. నల్గొండ జిల్లా ప్రధానంగా నీటిపారుదల వనరులు మరియు అనుకూలమైన వాతావరణ పరిస్థితులతో ఒక



వ్యవసాయ జిల్లాగా ఉంది. జనాభాలో సుమారు 75 శాతం నల్గొండ జిల్లాలో వ్యవసాయంపై నేరుగా లేదా పరోక్షంగా ఆధారపడి ఉంటుంది. ప్రధానంగా పెరుగుతున్న పంటలు వరి మరియు కాటన్. వరి మరియు గ్రౌండ్ గింజల విత్తనాల ఉత్పత్తి కోసం, వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా నల్గొండ జిల్లాలో 32 మండలాలు ఉన్నాయి. 844 గ్రామపంచాయతీలను కలిగి ఉంది. జనాభా లెక్కల ప్రకారం , నల్గొండ జనాభా 135,744బీ వీరిలో 67,971 మంది పురుషులు మరియు 67,773 మంది స్త్రీలు. సగటున 86.83 శాతం నగర జనాభా అక్షరాస్యులుబీ వీరిలో 92.91 శాతం పురుషులు మరియు 80.78 శాతము స్త్రీలు అక్షరాస్యులు.

చరిత్ర..

నల్గొండ తెలంగాణాలోని దక్షిణ భాగంలో ఉన్న ఒక జిల్లా. నల్ల (నలుపు), కొండ (కొండ) అనే రెండు తెలుగు పదాల నుండి ఈ పేరు వచ్చింది. నల్లగొండను గతంలో రాజపుత్ర పాలకులు నీలగిరి అని పిలిచేవారు మరియు బహమనీ రాజు అల్లావుద్దీన్ బహమాన్ షా ఆక్రమించిన తరువాత దీనిని నల్లగొండ అని పిలుస్తారు. జిల్లా 2,449.79 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

దేవరకొండ కోట

ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న దేవరకొండ కోట ఒకప్పుడు ఏడు కొండల మధ్య అద్భుతంగా ఉండేది. సుమారు 13వ మరియు 14వ శతాబ్దాలలో నిర్మించబడిన ఈ కోట 1287 ఏడీ నుండి 1482ఏడీ వరకు పూర్తిగా పద్మ నాయక రాజుల ఆధీనంలో ఉంది, దానిని జయించటానికి చేసిన అన్ని ప్రయత్నాలను ఓడించింది. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నప్పటికీ, కోట గతంలోని పరాక్రమ రాజుల గురించి చాలా చెబుతుంది.

నాగార్జున సాగర్ డ్యామ్

తెలంగాణ తన ప్రసిద్ధ బిరుదు రైస్ బౌల్ ఆఫ్ ఇండియా' నాగార్జున సాగర్ డ్యామ్‌కు రుణపడి ఉంది, ఇది రాష్ట్ర భూములను తయారు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

పర్యాటక ప్రాంతాలు..

నాగార్జున సాగర్..

సహజ రమణీయమైన సౌందర్యం 14 కిలోమీటర్ల పొడవు మరియు వెడల్పు 13 మీటర్ల పొడవున్న 26 గేట్లతో నడిపిన ప్రపంచంలో అతి పెద్ద రాతి డ్యాం, నల్గొండ జిల్లాలో ఉన్న నాగార్జునసాగర్. గుద్ధ వనము నందికొండ ఎత్తిపోతల ఈ పర్యాటక ప్రాంతాలకు నిత్యము ఇతర రాష్ట్రాలు దేశాల నుంచి నిత్యము పర్యాటకులు వచ్చి సందర్శిస్తుంటారు.

చెరువుగట్టు దేవాలయం..



రాష్ట్రంలోని రెండో అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన చెరువుగట్టులోని శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆ లయం భక్తులు అధిక సంఖ్యను వస్తుంటారు అదేవిధంగా నల్గొండ లోని పానెగండ్ లలోని ఛాయా సోమేశ్వరాలయం పచ్చ సోమేశ్వర ఆలయం పానగల్ మ్యూజియం మీటింగ్ కూడా సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది

ప్రసిద్ధ క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం





నవతెలంగాణ-చండూరు

నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న తుమ్మలపల్లిలోని రామలింగేశ్వర ఆలయంపై పేరు ఉంది. తెలంగాణ ఏర్పడిన మొదట్లో కొంత అభివృద్ధికి నోచుకున్నా ఆతర్వాత పట్టించుకునేవారే కరవ య్యారు. ఎక్కడా లేని విధంగా విగ్ర హాలు మొదలుకొని ఇతర అన్ని రెండేసి ఉండటం ఇక్కడ విశిష్టత. కానీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టించుకొని అభివృద్ధి చేయడంలో మాత్రం అనుకున్న స్థాయిలో పురోగతి కనబడటం లేదు. పర్యా టక కేంద్రంగా మారుతుందని భక్తులు, స్థాని కులు భావిస్తున్నారు. రాబోయే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, ఉన్నతాధికారులు దేవా లయంపై దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

రవాణా సౌకర్యం..

చండూరు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. వయా బంగారిగడ్డ మీదుగా ఆలయానికి చేరుకోవచ్చు. ఆలయం ప్రధాన మార్గానికి కొద్ది దూరంలోని గుట్టపై నెలవైంది. దీంతో భక్తులు చేరుకోవాలంటే ప్రత్యే కంగా లోపలికి ప్రయాణించాల్సి ఉంటుంది. ఏడాదిన్నర క్రితం చండూరు నుంచి వయా అంగడిపేట డాన్బోస్కో క కళాశాల మీదుగా తుమ్మలపల్లి వరకు 6.5 కి.మీ మేర బీటీ రోడ్డు నిర్మాణాన్ని రూ.2.5 కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు నుండి చండూరు-నాంపల్లి మధ్య ప్రయాణించే వారు ఈ ఆలయం ముందు నుంచే వెళ్లే అవకాశం ఉంటుంది. దూరభారం తగ్గడంతోపాటు ఆల యాన్ని సందర్శించేవారి ఆ 'సంఖ్య పెరిగి ఆలయం అభివృద్ధి చెందుతుంది.

పర్యాటక కేంద్రం ఏర్పాటుకు ఎదురుచూపులు..

ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలున్నాయి. ఇక్కడ ఎక్కడా లేని విధంగా రెండేసి శివలింగాలు, నందులు, ధ్వజస్తంభాలు ఉన్నాయి. పుట్టు గుండంలోని నీరు ఎంత కరవు వచ్చినా ఎండిపోయిన దాఖ లాలు లేవు. గుట్టు చుట్టూ చెట్లు చేమలతో ప్రకృతి సోయగం పలకరిస్తుంది. గుట్టపైన బండను తొలి చేందుకు డ్రిల్లింగ్ చేస్తే రంధ్రాల నుంచి నీళ్ల గంగను తల పించేలా ధారాలంగా పోశాయి. ఇది దైవ లీలగా భావించి అనేక మంది భక్తులు వచ్చి దర్శించుకొని వెళ్లారు.

పుట్టుగుంటంలో స్నానం చేస్తే పుణ్యం..

ఇక్కడ


పుట్టుగుండంతోపాటు, నందులు, శివలింగాలు ఇలా అన్ని రెండేసి ఉంటాయి. పుట్టుగుండంలో స్నానం చేసి దైవదర్శనం చేసుకుంటే రెండింతల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం: గజ్జల కృష్ణారెడ్డి (తుమ్మలపెల్లి దేవస్థానం మాజీ చైర్మెన్)

ఈ జాతర ప్రతి సంవత్సరం మార్చి నెలలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఆ సమయంలో భక్తులు బ్రహ్మోత్సవాలకి భక్తిశ్రద్ధలతో హాజరై కిటకిటలాడుతుంటారు. ఈ దేవస్థానంలో చాలా ప్రశాంతంగా ఉంటుంది. స్వామివారి .దర్శనం తర్వాతభక్తులు వనమాసాలతో ఇక్కడికి వస్తారు. పది రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర కొనసాగుతుంది. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ తరపు నుంచి ఏర్పాట్లు చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మొదట్లో ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించింది. ప్రస్తుతం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి కోసం ఆయన దృష్టికి తీసుకెళ్లాం, స్వామివారికి మహా మండపం, రాజగోపురాలు, తదితరు సామాగ్రి అవసరమున్నందున రూ.7 కోట్ల రూపాయలతో అభివృద్ధికి ఎస్టిమేషన్ వేసి ఇటీవల ఏఈ తో సమీక్షించాం, త్వరలో రాజగోపాల్ రెడ్డి ని కలిసి రానున్న రోజుల్లో దేవాలయం మరింత అభివృద్ధి కానుంది.







ప్రజల పక్షాన నిలబడిన పత్రిక నవ తెలంగాణ

గుగులోతు దేవాసింగ్, తహసీల్దార్ నాంపల్లి



ప్రజలు, రైతులు, అన్ని వర్గాల పక్షాన నిలబడే పత్రికలలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. పత్రికలో వచ్చే కథనాలు, అనేక అంశాలు ప్రజాభిప్రాయాలను వ్యక్తపరిచే విధంగా ఉంటాయి. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్న పత్రిక నవ తెలంగాణ. ప్రజా సమస్యలను ఎలుగెత్తి పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పోరాటం చేస్తూ లక్షలాది కార్మిక, కర్షక, రైతుల పక్షాన నిలిచింది. ప్రజా చైతన్యం ప్రజా పోరాటమే అన్ని సమస్యలకు పరిష్కారం అని ప్రజలను నిత్యం జాగృతం చేస్తుంది .తొమ్మిదవ సంవత్సరం నుండి పదవ సంవత్సరంలోకి అడుగుతున్న శుభ సందర్భంలో పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు. పత్రిక ముమ్ముందు మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.

ప్రజా సమస్యలను వెలికితీయడంతో ముందున్న నవతెలంగాణ

ఎస్.మేరి స్వర్ణకుమారి, ఎంపీడీఓ నాంపల్లి




పేద వర్గాల ప్రజలకు వారి ఉన్నతికి నవ తెలంగాణ పత్రిక తోడ్పాటు అందించడం అభినందనీయం. నవ తెలంగాణ పత్రిక తొమ్మిది సంవత్సరాల ప్రస్థానంలో అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి వివరిస్తూ వాటి పరిష్కారం కోసం నవతెలంగాణ చేస్తున్న ప్రయత్నం హర్షనీయం. ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ వారధిగా ఉంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడిగిడుతున్న నవతెలంగాణ యాజమాన్యానికి విలేకరులకు సిబ్బందికి శుభాకాంక్షలు. ముమ్ముందు పత్రికను మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నాను.

పచ్చల సోమేశ్వర దేవాలయం



పచ్చల సోమేశ్వర దేవాలయం భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలోని పానగల్‌లో ఉన్న ఒక శైవ హిందూ దేవాలయం. మహా



శివరాత్రి సమయంలో ఇది ఒక ప్రసిద్ధపుణ్యక్షేత్రం. ఇక్కడ ఉన్న దేవతా విగ్రహం పచ్చని ఒనిక్స్‌తో చెక్కబడింది. దీని వలన ఆలయానికి దాని పేరు వచ్చింది. తెలుగులో పచ్చ అంటే ఆకుపచ్చ అని అర్థం. ఈ ఆలయం పానగల్‌లోని మరొక శైవక్షేత్రమైన ఛాయా సోమేశ్వర ఆలయానికి సమీపంలో ఉంది .ఈ దేవాలయాలు 11 నుండి 12వ శతాబ్దాల నాటివి మరియు బహుశా పానగల్ ప్రాంతంలో కాకతీయ సామ్రాజ్యం యొక్క కుందూరు చోడులు, ప్రతాపరుద్ర I పాలనలో నిర్మించబడి ఉండవచ్చు







నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం కింద 60వేల ఎకరాలు సాగు లక్ష్యం
- బస్సు డిపోను పునరుద్ధరిస్తాం
- నవతెలంగాణ దినపత్రిక సమాజానికి దిక్సూచి
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గంలో సాగుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా నిర్మిస్తున్న బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికావొచ్చిందన్నారు. 60వేల ఎకరాల సాగు విస్తీర్ణం లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కింద కుడి, ఎడమ కాల్వలు నిర్మించాల్సి ఉందన్నారు. నార్కట్‌పల్లిలోని ఆర్టీసీ బస్సు డిపోను పునరుద్ధరిస్తామన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వీరేశంతో ముఖాముఖి...

నవ తెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో పత్రిక పని తీరుపై మీ అభిప్రాయం..

నవతెలంగాణ దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమాజానికి దిక్సూచిలా అక్షరమే ఆయుధంగా పనిచేస్తుంది.

నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మీ ప్రణాళిక ఏంటి?.

గడిచిన ఐదు సంవత్సరాలు అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నియోజకవర్గానికి సంబంధించి అంగు ఆర్భాటం చేసిన తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదు. ఒక విజన్‌తో కూడిన అభివృద్ధి లేదు.అన్ని విధ్వంసాలే తప్ప, ఒక ప్రణాళిక బద్ధం, ఒక విజన్‌తో పనిచేయలేదు. పున:నిర్మాణం ఎక్కడ జరగలేదు. ఉదాహరణకు నకిరేకల్ పట్టణంలో ఈ చివర నుంచి ఆ చివరి వరకు రోడ్డు విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ చేస్తామని మొదలుపెట్టి సగం మధ్యలో వదిలేసిన పరిస్థితి, తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం పంచాయతీరాజ్ కార్యాలయం ఫైర్ స్టేషన్,, ఈ ప్రభుత్వ కార్యాలయం ఎక్కడో ఉందని వెతుక్కోవలసిన పరిస్థితి సృష్టించారు. ఈ క్రమంలో నూతన కార్యాలయాలకు స్థలాల సేకరణ, నిధులు మంజూరు చేసుకుని పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. నియోజకవర్గ కేంద్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదు. నార్కట్‌పల్లి, కట్టంగూరు, కేతపల్లి, చిట్యాల, రామన్నపేట మండలంలో సైతం విధ్వంసం తప్ప అభివృద్ధికి తావు లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక విజన్ తో కార్యాలయాల పునర్నిర్మాణం, అభివృద్ధికి కావలసిన ప్రణాళిక సిద్ధం చేసుకోవడం, నిధులు సమకూర్చుకొని అభివృద్ధి బాటలు వేస్తాం.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పాలనలోనియోజకవర్గంలో ఎంతవరకు లబ్ధి చేకూరింది.?

ఎమ్మెల్యే: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరూ ఉచితంగా బస్సు సౌకర్యం పొందుతున్నారు, ప్రతి ఇంట్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలు లకే గ్యాస్ సబ్సిడీ, పేద బడుగు బలహీన వర్గాల కు లబ్ధి చేకూరింది. అదేవిధంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా ప్రారంభించుకుంటాం.

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తాజాగా ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీలో నకరేకల్ నియోజకవర్గంలో ఎంత మంది రైతులకు ప్రయోజనం చేకూరింది.?

నకిరేకల్ నియోజకవర్గం లో ఎక్కువ శాతం ఉంది వ్యవసాయం మీద ఆధారపడిన వారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు విడుతలుగా ప్రకటించిన రుణమాఫీలో రైతులకు ప్రయోజనం చేకూరింది. కొంతవరకు ఆధార్ కార్డులో పేరు తప్పుగా నమోదు కావడం, గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు జారీ చేయకపోవడం, కారణాలతో కొంతమంది రైతులు రుణమాఫీ జాబితాలో లేరు. అలాంటి వారికోసం మండల వ్యవసాయ అధికారిని నోడల్ అధికారిగా ఇప్పటికే అలాంటి వారి జాబితాను గుర్తించి సర్వే ప్రారంభించాం అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం. అని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రస్తుతం నీటిని నింపే కార్యక్రమం చేపట్టారు? ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో రైతులకు ఎప్పటి వరకు అందుబాటులోకి రానుంది.?

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ ప్రాంత రైతాంగం కోసం నిర్మాణం చెప్పడం కోసం స్థాపన చేశారు. ప్రస్తుత జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సొంత గ్రామంలో ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తరం ఈ ప్రాజెక్టు కావలసిన నిధులను కేటాయించకపోవడంతో కాలాపన జరిగింది. ఇప్పటికే పూర్తిస్థాయి లో పంప్ హౌస్ నిర్మాణం జరిగిపోయింది. నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించాం. మొదట 60 వేల ఎకరాలకు నీరందిస్తాం. ఇంకా కేవలం కుడి ఎడమ కాలువలు మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. గత ప్రభుత్వాలు ఆ కాలువలకు కావలసిన భూసేకరణకు నిధులు కేటాయించకపోవడంతో భూముల ధరలు విపరీతంగా పేరిగిపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వంపై అధిక భారం పడుతుంది. అయినప్పటికీ కూడా రైతాంగం కోసం నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేస్తాం.

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీ మీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్దీపన పాఠశాల లక్ష్యం ఏమిటి?

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ఇప్పటికే గత ఎనిమిది సంవత్సరాలుగా ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందించడానికి కృషిచేశాం. ఉద్దీపన పాఠశాల లక్ష్యం. నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్‌గా, రోల్ మోడల్ పాఠశాలగా బోధన విధానాలు, కర్క్యులర్ రూపొందించడం. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చేయడం. ప్రవేట్ పాఠశాలల ప్రచారం అంగు ఆర్భాటాలకు బ్రేక్ చేసే విధంగా ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది.

నార్కట్ పల్లి ఆర్టీసీ బస్ డిపో పునరుద్ధరించిన క్రమంలో పూర్తిస్థాయిలో ఎప్పటి వరకు ప్రయాణికులకు సేవలు అందబోతున్నాయి.?

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో పూర్తిస్థాయిలో విధ్వంసమై, ఎత్తివేయడానికి కుట్ర జరిగింది డిపోను ఇప్పటికే పునరుద్ధరించి ఒక్కొక్కటిగా బస్సుల రాకను ప్రారంభించి ప్రయాణికులకు సేవలందిస్తున్నాం. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో డిపోను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం త్వరలోనే పూర్తిస్థాయి డిపోగా నిలబడబోతుంది.

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో ప్రవేశపెట్టిన హైడ్రా ను నల్లగొండ జిల్లాలో కూడా అమలు చేయాలని మీరు ఎందుకు ముఖ్యమంత్రి కి లేఖ రాశారు?

నల్లగొండ జిల్లా అనేది పూర్తిగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి ఉన్నది, జిల్లాలో కృష్ణా జలలు , మూసి పరివాహక ప్రాంతం, నైజాం నవాబు కాలం ,కాకతీయుల కాలం నాటి, గొలుసు కట్టు చెరువులు అనేకం ఉన్నాయి. తద్వారా వ్యవసాయ రంగంపై ఆధారపడిన వారు, వ్యవసాయ రంగ పనిముట్లు తయారు చేయడం, ఇలా వ్యవసాయ రంగంపై చాలావరకు ఆధారపడి ఉన్నారు నల్లగొండ జిల్లాలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి అద్దంకి జాతీయ రహదారి మాచర్ల రహదారి, చత్తీస్గడ్ వరకు వరంగల్ రహదారి ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగడంతో, భూముల ధరలకు రెక్కలు వచ్చాయి.. జిల్లాలో సైతం కొంతమంది రాజకీయ పలుకు బడి ఉపయోగించి చెరువు ఎఫ్ టి ఎల్, ప్రాంతాలను సైతం కబ్జా చేసి ఉన్నారు. చెరువు ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టొద్దని ప్రభుత్వం నిబంధన ఉన్నప్పటికీ వాటిని తుంగలోకి తొక్కి. కొంతమంది గజం లోతు పైకి నిర్మాణం చేపట్టి ఉన్నారు కేతేపల్లి కొర్లపహాడ్ చెరువులను కబ్జా చేసి భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో పడిపోయి తాగడానికి నీరు అందే పరిస్థితి లేదు. ప్రభుత్వ చెరువులను బతికించడానికి వ్యవసాయ రంగాన్ని బతికించడం కోసం హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రాను సైతం నల్లగొండలో అమలు చేయాలని, జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది.

నకిరేకల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం పాత జాతీయ రహదారి పనులను, ఇతర గ్రామాల పనులను అసంపూర్తిగా వదిలేశారు. వీటిని మీరు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు.?

గత ప్రభుత్వం విద్వాంసాలే తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడా లేవు, వదిలేసిన పనికి విధ్వంసానికి గురైన వాటి స్థానంలో పునర్నిర్మాణం నిధులను అంచనా వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పునర్మానం చేసే పనిలో ఉన్నాం.

నియోజకవర్గంలో వైద్య రంగానికి బలోపేతం చేసేందుకు మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?


నియోజకవర్గంలో నకరేకల్ లో ని వంద పడకల ఆస్పత్రి,, రామన్నపేట ఏరియా ఆసుపత్రి, శిథిలావస్థలో ఉంది. గతంలో ఉన్న పాలకులు ఎలక్షన్ల ముందు శిలాఫలక వేసి

ఆర్భాటం చేశారు . నిధులు ఇచ్చింది లేదు, నిర్మాణం చేపట్టింది లేదు. ఇలా నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగానికి పూర్తిస్థాయి న్యాయం చేయడానికి నిధులు కేటాయించి చిట్యాల, నియోజవర్గం ఉన్న ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సైతం అభివృద్ధి చేస్తాం.

కాంగ్రెస్ పార్టీ లోనే అత్యధికంగా నకరేకల్ నియోజకవర్గంలో మెజార్టీ అందించి ప్రత్యేక స్థానం కల్పించిన నకరేకల్ నియోజకవర్గానికి మీరు ఏ విధంగా ప్రత్యేకత చాటుకోనున్నారు?

ప్రజలు నాపైన ఉంచిన నమ్మకాన్ని, ఇచ్చిన మెజార్టీని పూర్తిస్థాయిలో ఆదరించినందుకు గాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తా.. నియోజవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.







ఉమ్మడి నల్లగొండ జిల్లా..

లోకోక్తులు, చారిత్రక రూపాలు

అవసరానికి అప్పిచ్చువాడు, రోగాలు నివారించే వైద్యుడు, నిరంతరం ప్రవహించే నది, పురోహితుడు ఉన్న గ్రామంలో కాపురం ఉండాలి. ఇవిలేని ఊరిలో ప్రవేశించవద్దని సుమతి శతక కర్త బద్దెభూపాలుడు స్పష్టం చేశారు.కౌటిల్యుడు అర్థశాస్త్రంలో గ్రామమంటే కనీసం వంద కుటుంబాలైనా ఉండాలని, రైతులు అధికంగా ఉండాలని, గ్రామపంచాయతీ పరిమితి రెండు క్రోసులైనా ఉండాలని, పొరుగు ఊర్లకి ఉత్పత్తులను సరఫరా చేయగల స్థితిలో గ్రామం ఉండాలని తెలిపారు. ఇంకా ప్రాచీన భారతీయులు కొంత శ్రద్ధ కనబరచినట్లు పాణిని అష్టాధ్యాయి, అధర్వణ కారికావళి, పాల్కురికి సోమనాథుడి పండితారాధ్య చరిత్ర వంటి గ్రంథాలలో గ్రామ నామాలకు సంబంధించిన సూచనలు కనిపిస్తాయి. ఈ అంశాలను పరిగణన లోకి తీసుకుంటే గ్రామానికి, గ్రామ నామానికి ఎంత ప్రాచీనత ఉన్నదో స్పష్టమవుతున్నది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రామ నామాలలో లోకోక్తులు, చారిత్రక (శాసన) రూపాలను పరిశీలించి చూస్తే అనేక ఆసక్తికర విషయాలు వెల్లడవు తాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇక్ష్వాకుల వైభవాన్ని చాటిన ప్రాంతం. నలమహారాజు అను తెలుగు రాజు తన పేరున కట్టించిన ఇక్కడి పర్వతానికి నలుని పర్వతం లేదా నలుని కొండ అని ఒక కైఫీయతు జనం చెప్పే కథనంగా ప్రచారంలో ఉన్నది. మరొక విధంగా నలుగొండ అనే పేరు వచ్చిందని చెప్పేవారు కూడా ఉన్నారు. క్రీ.శ.1179లో కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు కాలంలో నల్లగండిగా పిలవబడిన ప్రాంతం రాను రాను నల్లగొండగా మారిందనే కథనమున్నది. నల్లగొండ పట్టణానికి అతి ప్రాచీనమైన పేరు నీలగిరి. ఈ పట్టణం లతీఫ్‌సాహెబ్? గుట్ట కాపురాల గుట్ట అను రెండు నల్లని రాళ్ళ గుట్టల మధ్య ఉన్నది ఈ రెండు కొండలను దివి కొండలు అని పిలుస్తారు. అల్లాఉద్దీన్? బహమనీషా అనంతరం నీలగిరి అయి ఉండ వచ్చునని మరో కథనమున్నది. నాటి నల్లగొండ తాలూకా పరిధిలోని రాచపేట శాసనంలో యేరువ సింహాసనమైన నల్లగొండ అని పేర్కొనబడినది. కళ్యాణి చాళుక్యులకు సామంతులైన యేరువ భీమరాజు, యేరువ తొండయరాజు అను పేర్లను బట్టి ఈ వంశీయులు యేరువ ప్రసిద్ధులని తెలియుచున్నది. కావున నల్లగొండను యేరువ సింహాసనం అను పేరుతో వ్యవహరించారని స్పష్టమవుతున్నది. క్రీడాభిరామంలో 'నల్లగొండయు నాగరి/కల్లును ధరణీ స్థలిం బ్రగల్భ స్థలముల్?/పల్లేరు, నాగులేరును/బల్లెక్ష్మా కాంత యెల్ల ప్రారంభముల్?' ఈ పద్యం ద్వారా నల్లగొండ నామంతో పాటు నకిరేకల్?, పల్లెర్ల వంటి ప్రాంతాల ప్రస్తావనలు ఉండడం విశేషం.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1158 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామ నామాలకు పూర్తి సమాచారం దొరకనప్పటికీ, లోకోక్తులు చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన గ్రామ నామాలు చాలానే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2016లో కొత్త జిల్లాలుగా ఏర్పడినపుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట అను మూడు జిల్లాలుగా విభజించ బడినది. మూడు జిల్లాల వారీగా గ్రామ నామాల సంక్షిప్త సమాచారాన్ని ఇవ్వడం ఈ వ్యాసం ముఖ్యఉద్దేశం.



లోకోక్తులు

లోకోక్తులలో లోకనిరుక్తి ప్రధానమైనది. గ్రామ నామ పరిశీలనలో అర్థ దృష్ట్యా ఆసక్తికరమైన విషయమందిస్తుంది.ఇవి రెండు రకాలు ఒకటవది జానపద లేదా జనసామాన్య లోక నిరుక్తి. రెండవది పండిత లోకనిరుక్తి.

ఉరుమడ్ల: ఈ గ్రామంలో పూర్వం వరిధాన్యం బాగా పండించేవారట. కల్లాల నిండా వడ్ల రాసులు పోసి ఎక్కువ రోజులు నిల్వ ఉంచేవారట.తద్వారా వడ్ల ఊరు'గా గ్రామాన్ని వ్యవహరించే వారట. పరిణామ క్రమంలో వడ్లఊరు నుండి ఉరుమడ్లగా మారిందని గ్రామస్తుల కథనం.

కాకుల కొండారం: ఈ గ్రామాన్ని గతంలో కాపుల కొండవరంగా పిలిచేవారు గ్రామానికి దగ్గరలో కొండపై వెలిసిన హనుమంతుడు (గుడి) ఊరికి రక్షణగా ఉన్నాడని భావించిన గ్రామస్తులు కాపలా కొండగా, కాపలా కొండవరం'గా, కాపుల కొండవరం'గా పిలుచుకునేవారట. ప్రస్తుతం కాపులలో 'పు' వర్ణం లోపించి, 'కు' వర్ణాదేశంతో కాకుల కొండారం'గా వ్యవహరిస్తున్నారని స్థానిక కథనం.

చండూరు: జిల్లాలోని మండల కేంద్రమిది. ఈ గ్రామంలో చిన్న చిన్న సందులు ఎక్కువగా ఉన్నందున గతంలో సందులూరుగా పిలిచేవారట.కాలక్రమంలో చండూరుగా మారిందని స్థానిక కథనం. గ్రామదేవత చండిక ఈ గ్రామ పరిరక్షణగా ఉన్నందున చండికఊరు'గా, చండిఊరు'గా తదనంతరం చండూరుగా మారి ఉండవచ్చని మరో కథనమున్నది.



నార్కట్‌పల్లి: ప్రాచీన కాలంలో ఇక్కడ పాడిపంటలతో, పశు సంపదలతో వ్యవసాయం ప్రధానంగా విలసిల్లేదట. ముఖ్యంగా నారికేళ(కొబ్బరి) తోటలు విరివిగా ఉండేవట. తద్వారా అనేకులు నారికేళపల్లి'గా పలికే వారట. అనంతర కాలంలో నార్కట్‌పల్లి'గా మారిందని స్థానిక కథనం.



చౌటుప్పల్: ఈ ప్రాంతాన్ని భౌగోళికంగా చూసినప్పుడు ఇక్కడ ఫ్లోరిన్? ప్రభావంతో చౌడు నేల ఉప్పునీరు కలిసి చౌడు ఉప్పుల'గా, చౌటుప్పల్? గా మారి ఉండవచ్చునని స్థానిక కథనమున్నది. మేడ్చల్? జిల్లా బోడుప్పల్? అనేది బడాఉప్పల్?కి మూలమని,ఈ చౌటుప్పల్? అనేది చోటా ఉప్పల్?కి రూపాంతరమని మరో కథనమున్నది.

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర తిరుపతిగా బాసిల్లుతున్న సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమిది. యాదవ ఋషి అనే భక్తుడికి శ్రీ



లక్ష్మీనారసింహస్వామి ప్రత్యక్షమైనాడని, తద్వారా యాదవరుషి పేరు మీదుగా యాదగిరిగుట్టగా ఈ క్షేత్రాన్ని వ్యవహరిస్తున్నట్లు స్థానిక కథనమున్నది.

రామన్నపేట: పూర్వం ఇక్కడ రామన్న అనే భూస్వామి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న తన భూములను చూసుకోవడానికి గుర్రంపై పర్యటించేవాడట. అయినా తను కరణీకం చేస్తూ ఈ ప్రాంతానికి విశిష్ట సేవలందించినందుకు గాను ఇక్కడ చెరువును రామన్న చెరువుగా, ఈ మండలకేంద్రాన్ని రామన్నపేట'గా వ్యవహరిస్తున్నారని స్థానిక కథనమున్నది.

సంస్థాన్‌నారాయణపురం: నవాబులకాలంలో మద్ది నారాయణరెడ్డి అనే దొర సామాజిక సేవా తత్పరతతో పరిపాలించడం వలన అతని పేరు మీదుగా ఈ మండలకేంద్రాన్ని పిలుస్తున్నారు. ఏనుగు అంబారీ, పగటి దివిటీలు, మరణ దండన విధించే అధికారాలతో సంస్థాన్?హోదా పొందినందువల్ల సంస్థాన్‌నారాయణపురం'గా వ్యవహరిస్తున్నారని స్థానిక కథనమున్నది.

కోదాడ: ఈ పట్టణానికి పూర్వం కోడెతాడుగా వాడుకలో ఉండేదట తర్వాత కోతాడుగా ప్రస్తుతం కోదాడుగా వ్యవహరిస్తున్నారని స్థానిక కథనమున్నది.

తిరుమలగిరి: ఈ మండల కేంద్ర సమీపంలో ఆంజనేయగుట్ట, మల్లన్నగుట్ట, తోకగుట్ట మూడు గుట్టలు ఉండడం వలన త్రిమలగిరి, తిరుమలగిరి అని పేరు వచ్చిందని, ఈ మూడు గుట్టలు తిరుగలి (ఇసుర్రాయి) రూపంలో ఉండడం వలన తిరుగురుగిరి'గా క్రమంగా తిరుమలగిరి'గా మారి ఉండవచ్చునని స్థానిక కథన మున్నది.

ఫణిగిరి: రెండు మూడు శతాబ్దాల కాలంలోనే ఇక్కడ బౌద్ధమతం పరిఢవిల్లినట్టు అనేక ఆనవాళు ళ్నన్నవి. బుద్ధుడి ధర్మచక్ర ప్రభావంతో దమ్మచక్రపురం'గా ఈ గ్రామ నామం ఏర్పడి ఉండవచ్చునని, కాల క్రమేణా ధర్మచక్ర పురంగా మారిందనే స్థానిక కథనం. ఇక్కడున్న గిరి(కొండ) పాము పడగ రూపంలో ఉన్నందువల్ల జనం గిరి ప్రధానంగా వాడటంతో ఫణిగిరి'గా మారిందని మరో కథనమున్నది.



చారిత్రక (శాసన) రూపాలు

ఆలేరు: యాదాద్రి జిల్లా పరిధిలోని మండలకేంద్రం ఇది. క్రీ.శ.1034నాటి పశ్చిమ చాళుక్య రాజు ఒకటవ జగదేకమల్లుడు వేయించిన సైదాపూర్ శాసనం, ఇక్కడి మరి కొన్ని శాసనాలలో ఆలేరు అని పేర్కొనబడినది. నాటి శాసన రూపమే నేటికీ వ్యవహారంలో ఉండడం విశేషం.

కొలనుపాక: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని చారిత్రక గ్రామమిది. క్రీ.శ. 1064, 1097, 1109, 1110, 1112 కాలం నాటి పశ్చిమచాళుక్య రాజుల కొలనుపాక శాసనాలు, ఇతర శాసనాలలో ఈ గ్రామ నామానికి కొల్లిపాక, కొట్టియపాక, కొల్లియపాక, కొల్లిహాకె అను పేర్లు కనబడుతవి. ఇవే కాక బింబావతిపురం, కుదుట నగరం, సరోవరకుటీరం, సోమ శేఖరపురం, కులుదపురం, కుల్? పాక్? అనే పేర్లతో వ్యవహరించినట్లు స్థానిక సాంప్రదాయాలు తెలియ జేస్తున్నాయి.

జాజిరెడ్డిగూడెం: సూర్యాపేట జిల్లాలోని మండలకేంద్రమిది. ఈ మండల నామాన్ని అర్వపల్లి అని కూడా పిలుస్తున్నారు. ఈ అర్వపల్లికి సంబంధించిన సమాచారం వినుకొండ వల్లభ రాయుడు రచించిన క్రీడాభిరామంలో ఉన్నది. 'ఈ గ్రంథం 121వ పద్యంలో నల్లగొండ, నకిరేకల్లు, పల్లెర్ల,118వ పద్యంలో గురిజాల ప్రాంత నామాల ప్రస్తావనలు ఉన్నవి.119,122 పద్యాలలో ఆరువల్లి నాయురాలి/యార్వెల్లి నాయురాలు, అనే ప్రస్తావన ఉన్నది.' నాటి ఆరువల్లి/యార్వెల్లి'యే పరిణామ క్రమంలో అర్వపల్లి'గా, అనంతరం జాజిరెడ్డి గూడెం'గా మార్పు చెంది ఉండవచ్చు. "క్రీ.శ. 1870 –1933 కాలం నాటి కవి గాదె రామచంద్రా రావు గారు అరవపల్లి నరసింహ స్వామిని గూర్చి చెప్పిన పద్యాలలో 'నీరేజాసన... అరవపల్లీశా! నృసింహ ప్రభో! "అను గ్రామ నామ ప్రస్తావన ఉన్నది (క్రీడాభిరామం వినుకొండ వల్లభరాయుడు, పేజీ 82,) (నల్లగొండ జిల్లా కవులు పండితులు, డాక్టర్? శ్రీ రంగాచార్య, పుట 241–242)

దేవరకొండ: నల్లగొండ జిల్లా లోని రెవిన్యూ డివిజన్? కేంద్రమిది. శ్రీ కృష్ణదేవ రాయలు జయించిన ప్రదేశాలలో దేవరకొండ కూడా ఉన్నది. క్రీ.శ.1608 కాలం నాటి వాడపల్లి శాసనంలో దేవరకొండ్డ' అని పేర్కొన బడినది. నాటి శాసన రూపం నేటికీ వ్యవహారంలో ఉండడం విశేషం.

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా నూతన జిల్లా కేంద్రమిది. క్రీ.శ.1111లో పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్లుడు వేయించిన భువనగిరి శాసనం, మరి కొన్ని శాసనాలలో భువనగిరి అని పేర్కొన బడినది. నాటి శాసన



రూపమే నేటికీ వ్యవహారంలో ఉండడం విశేషం.ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామనామాలను పరిశోధనకు పరిశీలించిన తర్వాత లోకోక్తులు, చారిత్రక రూపాలు కలిపి దాదాపు నాలుగు వందల వరకు గ్రామ నామాల సమాచారం లభించినది.ఈ వ్యాస పరిమితి దృష్ట్యా సంక్షిప్తంగా సమాచారాన్ని అందిస్తున్నాను.

కాకతీయ ధీర వనిత నడయాడిన చందుపట్ల

- 80 ఏండ్ల వయస్సులో అంబదేవుడి చేతిలో హతం
- శిలాశాసనంతో వెలుగులోకి రుద్రమదేవి శిలా శాసనం,
- కాంస్య విగ్రహం ఏర్పాటు

నవతెలంగాణ-నకిరేకల్


తెలంగాణ వీర వనిత... కాకతీయుల ముద్దుబిడ్డ... పోరాట పటిమకు నిలువెత్తు సాక్ష్యం... మన రాణి రుద్రమ.. ఆ పేరులోనే రౌద్రం తొణికిసలాడుతుంది. ఎంతమంది ఎదురొచ్చినా వెనకడుగు వేయకుండా కాకతీయ సామ్రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంది. రాయ గజకేసరి బిరుదు గాంచిన కాకతీయ వీర వనిత రుద్రమదేవి 13వ శతాబ్దంలోనే పరిపాలనలో అగ్రగామి. కడవరకు యుద్ధరంగంలో మడమతిప్పని వీరనారి. గణపతి దేవుడి మొదటి



పుత్రికగా ఓరుగల్లు సామ్రాజ్యపు పగ్గాలందుకొని పచ్చదనం పరిరవిల్లెలా పాలించింది. మహిళ అని దూసుకొచ్చిన శత్రు సైన్యాలను తుద ముట్టించిన అది ఆమెకే చెల్లింది. అలనాడే అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆ వీరనారి. మన జిల్లా గడ్డమీద కన్నుమూసింది. నకిరేకల్ మండలంలోని చారిత్రక గ్రామం నేటి చందుపట్ల పరిసరాలే ఆమె చివరి యుద్ధానికి వేదికలయ్యాయి. జిల్లాలోని నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ శివారులో రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనం ఉంది దీంతో ఈ గ్రామం చరిత్ర పుటల్లోకి ఎక్కింది. రాణి రుద్రమదేవి మరణం గురించి వివరాలు తెలిపే వందల ఏళ్ల నాటి అరుదైన శిలాశాసనం చందుపట్ల గ్రామంలోని ఉందన్న విషయాన్ని పరిశోధకుడు, చరిత్రకారుడు డి సూర్య కుమార్, పెరంబుర్ రంగాచార్యుల నేతృత్వంలో వివేకానంద యువజన మండలి ప్రతినిధి టంగుటూరి సైదులు ఆధ్వర్యంలో గ్రామ యువత కలిసి దశాబ్దం క్రితమే గుర్తించారు. గ్రామం పడమటివైపు ఊరి వెలుపల పెద్ద ముత్యాలమ్మ గుడి దగ్గర దీన్ని కనుగొన్నారు. సగానికి పైగా భూమిలోకి పూడుకుపోయిన ఆ శాసనాన్ని పునరుద్ధరించారు. ఈ పునరుద్ధరణ కోసం అప్పటి కలెక్టర్ రూ. 80 వేలు మంజూరు చేశారు. అంతేకాకుండా పురావస్తు శాఖ డైరెక్టర్ చిన్నారెడ్డిని ఇక్కడకు తీసుకొచ్చి శాసనం గ్రామ చరిత్రను ఆయనకు వివరించారు. రుద్రమదేవి మరణ శాసన పాఠాన్ని ఇటీవల ఎంఏ దూరవిద్య ప్రధమ సంవత్సరం తెలుగులో పాఠ్యాంశంగా కూడా ప్రవేశపెట్టారు.

శాసన వివరాలు ఇవే

మండలంలోని చందుపట్ల గ్రామంలో రుద్రమదేవి మరణ శిలా శాసన వివరాలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కాకతీయులు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారని అర్థమవుతుంది. చక్కటి పరిపాలన అందించి ప్రజల అవసరాలు తీర్చి వారి హృదయాలలో స్థానాన్ని సంపాదించుకున్నారు. వీరవనిత రుద్రమదేవి ప్రతి స్త్రీకి ఆదర్శంగా నిలుస్తుంది. గణపతి దేవుని కూతురు రుద్రమదేవి బాల్యం నుంచి అస్సరసస్త్ర విద్యల్లో అగ్రగన్యురాలై విజయ కుమారుడి వలె రాజ్యపాలన చేసింది ఆమె పరిపాలనకు ఎవరు సాటిరారు ఎన్నో దారులను తిప్పి కొట్టి శ్రీమన్మహా వీర రాయగజగేసరి బిరుదాంకితురాలైన రుద్రమ చివరి ఘట్టం మండలంలోని చందుపట్ల గ్రామ ప్రాంతంలో జరిగినట్లు ఈ శాసనం ద్వారా తెలుస్తుంది. పూర్వికులు రాజ్య పర్యటనలో భాగంగా వరంగల్ పిల్లల మరి నుండి ఇనుపముల గ్రామం మీదుగా చందుపట్ల గ్రామానికి చేరుకొని శివ పూజలు నిర్వహించి పానగల్లు ప్రాంతానికి వెళ్లేవారని తెలుస్తుంది. ఈ ప్రాంతంలో వారికి కొంత సైన్యం ఉన్నట్లు శాసనం ద్వారా వెల్లడైంది. చందుపట్లలో బయల్పడిన క్రీస్తు శకం 1289 నవంబర్ 27 నాటి శాసనమిది. రాణి రుద్రమదేవి ఆమె సేనాధిపతి మల్లికార్జున నాయకుడు వీరమరణం పొందినందుకుగాను వారి జ్ఞాపకార్థం పువ్వుల ముమ్మడి అనే బంటు ఈ శాసనం వేయించాడు. సోమనాధ దేవునికి కొంత భూమిని దానవిచ్చినట్లు ఈ శాసనం పేర్కొంటుంది. దీనిని బట్టి ఈ శాసనం వేయించడానికి కొన్ని రోజుల ముందు అంటే క్రీస్తు శకం 1289 నవంబర్ 27న మరణించినట్లు స్పష్టమవుతుంది. పానగల్లు శాసనాన్ని బట్టి మల్లికార్జున నాయకుడు రుద్రమదేవి సర్వ సైన్యాధ్యక్షుడు అని నిర్ధారణ అవుతుంది. మల్లికార్జున కుమారుడు పువ్వుల ముమ్మడి రుద్రమదేవి మహారాణికి ధర్మువుగా ఈ శాసనం వేయించాడు. అప్పటికి రుద్రమదేవి 80 సంవత్సరాల వృద్ధురాలై ఉండాలి. జన్మత సాహసవంతురాలైనందున ఆమె సైనికుల్లో ఉత్సాహం, ప్రేరణ కలిగించడం కోసం మల్లికార్జునుడి అండతో ఆ వయసులో కూడా సైన్యానికి నాయకత్వం వహించి ఉండవచ్చు. త్రిపురాంతకం శాసనాన్ని బట్టి అంబదేవుడితో పోరాడి ఆ యుద్ధంలో మల్లికార్జునుడితో సహా మరణించినట్లు తెలుస్తుంది. ఒక వృద్ధ చంపానని




చెప్పుకోవడం తనంతటి యోధుడికి పరువు నష్టం కనుక ఈ విషయాన్ని తన శాసనాలలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఓరుగల్లు సామ్రాజ్య పాలకులైన కాకతీయులు ఆనాడు ఈ మార్గం నుంచే శ్రీశైలానికి వెళ్లే వారని, పిల్లలమర్రి, ఇనుపాముల, చందుపట్ల, పానగల్లు పట్టణాల మీదుగా పయనం సాగేదని చరిత్రకారులు చెప్తున్నారు.

రుద్రమ విగ్రహాన్ని ప్రకృతే ఆవిష్కరించింది..!

చందుపట్ల గ్రామ స్టేజి వద్ద దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రుద్రమదేవి విగ్రహాన్ని పకృతే ఆవిష్కరించింది. వివేకానంద యువజన మండలి ప్రతినిధులు ప్రతిష్టించిన రుద్రమ మరణశిల శిలా శాసనాన్ని పరిశీలించేందుకు 2012 ఆగస్టులో నాటి కలెక్టర్ ముక్తేశ్వరరావు చందుపట్లకు రావడంతో ప్రతినిధులు శిలాశాసనం పరిస్థితిని వివరించారు. కాకతీయ రాణి రుద్రమ ఈ ప్రాంతంలో వీరమరణం పొందినందున ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రుద్రమదేవి కాంసె విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని యువజన మండలి సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. చందుపట్లలో రుద్రమదేవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నల్లగొండ ఎస్ బి హెచ్ బ్యాంకు అధికారులతో మాట్లాడి రూ.6.50 లక్షలతో కాంస్య విగ్రహాన్ని తయారు చేయించారు. రూ.2.50 లక్షలతో విగ్రహ ప్రతిష్ట దిమ్మెను ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని మాత్రం ప్రకృతి ఆవిష్కరించింది.


ప్రసిద్ధ క్షేత్రం ఛాయా సోమేశ్వరాలయం

పానగల్ బస్‌స్టేషన్ నుండి 1.4 కి.మీ, నల్గొండ బస్‌స్టేషన్ నుండి 4 కి.మీ హైదరాబాద్ నుండి 104 కి.మీదూరంలో, తెలంగాణలోని నల్గొండ జిల్లాలోని పానగల్ వద్ద ఉన్న ఛాయా సోమేశ్వరాలయం అద్భుతమైన దేవాలయం. ఇది ఒక ఆసక్తికరమైన తీర్థయాత్ర మరియు నల్గొండ శ్రీ దేవాలయం నుండి సందర్శింఎముఖతీష్ణశ్రీ చారిత్రక ప్రదేశం 11 వ - 12 వ శతాబ్దాలలో చోళులచే నిర్మించబడింది.స్తంభం యొక్క కనికరంలేని నీడ (తెలుగులో ఛాయ) ఏర్పడటం రోజంతా శివలింగం యొక్క ప్రధాన దేవతపై పడుతుందని నమ్ముతారు.కాబట్టి ఈ ఆలయానికి ఈ పేరు వచ్చింది. కుందూరుచే ఇంజినీరింగ్ చేయబడిన ఈ



అద్భుతమైన ఆలయం, దాని వాస్తుశిల్పుల యొక్క అద్భుతమైన సృజనాత్మక ఆలోచన,శాస్త్రీయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తుంది. ఈ కాంప్లెక్స్‌లో ముగ్గురు దేవతలు ఉన్నారు . బ్రహ్మ, విష్ణు,శివుడు మూడు వేర్వేరు దిక్కులను సాధారణ మహామండపంతో అనుసంధానించారు. ఈ ఆలయం అద్భుతమైన శిల్పకళ మరియు కళాకృతిని కూడా ప్రదర్శిస్తుంది.

ఈ ఆలయం వాస్తుశిల్పానికి ప్రసిద్ధి చెందింది. పశ్చిమాన, తూర్పు ముఖంగా ఉన్న గర్భగృహాలలో ఒకటి రోజంతా స్తంభం యొక్క నీడను కలిగి ఉంటుంది. ఈ మర్మమైన నీడ ఆలయానికి పెద్ద ఆకర్షణ. దేవతపై పడిన ఛాయ పవిత్ర గది ముందు చెక్కబడిన స్తంభాలలో ఒకదాని నీడలా కనిపిస్తుంది. కానీ అది నిజానికి ఏ స్తంభం నీడ కాదు. గర్భగృహానికి



ముందు ఉంచిన బహుళ స్తంభాల ద్వారా కాంతి ప్రతిబింబం ద్వారా చీకటి ప్రాంతం ఏర్పడుతుంది. నీడ ఆ నాలుగు స్తంభాల ఏకీకృత నీడ. ఆలయంలోని స్తంభాలు రోజంతా ఒకే చోట కాంతి పడేలా వ్యూహాత్మకంగా ఏర్పాటు చేశారు.ఆలయ స్తంభాలు రామాయణం, మహాభారతంలోని ఎపిసోడ్‌ల ఉపశమన శిల్పంతో చాలా వివరంగా అలంకరించబడ్డాయి.ఈ ప్రాంతం నుండి సేకరించిన అనేక శిల్పాలు పచ్చల సోమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన మ్యూజియంలో భద్రపరచబడ్డాయి. మ్యూజియంలో భద్రపరచబడిన కొన్ని పురాతన శివలింగాలు యెల్లేశ్వరం అనే గ్రామం నుండి సేకరించబడ్డాయి, ఇది పానగల్ గ్రామంలోని శ్రీ ఛాయా సోమేశ్వరఆలయానికి 1.2 కిలోమీటర్ల దూరంలో ఉన్న పచ్చల రామలింగేశ్వర ఆలయ నిర్మాణ సమయంలో మునిగిపోయిన మరొక అద్భుతమైన ప్రదేశం.

పానగల్ చారిత్రక మ్యూజియం



పానగల్ ఆర్కియాలజికల్ మ్యూజియం భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలోని పానగల్ గ్రామంలో ఉన్న ఒక పురావస్తు ప్రదర్శనశాల . ఇది పచ్చల సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉంది. ఇది ఆలయానికి పశ్చిమాన 1.3 కి.మీ దూరంలో ఛాయా సోమేశ్వర ఆలయానికి కూడా దగ్గరగా ఉంది . పానగల్ మ్యూజియ ఫిబ్రవరి 1982లో స్థాపించబడింది.

ఈ మ్యూజియం ఫిబ్రవరి 1982లో స్థాపించబడింది. మ్యూజియం కాంప్లెక్స్ యొక్క మొత్తం వైశాల్యం దాదాపు 3 ఎకరాలు. ఇది దాదాపు 640 కళా వస్తువులు ,



పురాతన వస్తువుల సేకరణను కలిగి ఉంది

- శిల్పాలు, చరిత్రపూర్వ ఉపకరణాలు, నాణేలు, కంచులు, పూసలు, చేతులు మరియు ఆయుధాలు, రాగి పలక శాసనాలు. కొన్ని వస్తువులు దాని ఓపెన్-ఎయిర్ గ్యాలరీలో ప్రదర్శించబడ్డాయి. అయితే చాలా వస్తువులు దాని భవనం లోపల ఉన్నాయి.

మ్యూజియంలో ప్రదర్శించబడిన వస్తువులు వర్ధమాన కోట, ఏలేశ్వరం, ఫణిగిరి, పానగల్‌లలో జరిపిన తవ్వకాల నుండి సేకరించబడ్డాయి ,వాటిలో చాలా వరకు 2వ శతాబ్దం నుండి 18వ శతాబ్దం వరకు హైదరాబాద్‌లోని స్టేట్ మ్యూజియం నుండి సేకరించబడ్డాయి. మ్యూజియంలో 3వ శతాబ్దపు నాటి ఆంధ్ర ఇక్ష్వాకు రాజవంశం నాటి వివిధ హిందూ దేవుళ్ళు, దేవతల విగ్రహాలు, శిల్పాలు కూడా ఉన్నాయి.ఇప్పుడు మ్యూజియంలో భద్రపరచబడిన కొన్ని శివలింగ చిత్రాలను నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం ఫలితంగా మునిగిపోయిన గ్రామాల నుండి తీసుకువచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి హిల్ కాలనీలోని తన నివాసంలో చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, అనుమల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు క్రిష్ణ నాయక్,పెద్దవూర మండల అధ్యక్షులు పబ్బు గిరి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని పసునూరు సెక్టార్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న 28 మంది పిల్లలు, అతి పోషకాహార లోపంతో బాధపడుతున్న ఐదుగురు పిల్లలను పసునూరు సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. వైద్యాధికారులు ఇస్రాత్ ఉన్నిసా, డాక్టర్ తరుణ్ చిన్నారులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసి పిల్లలకు పోషక విలువలు గల ఆహారం ఇవ్వాలని వారి తల్లిదండ్రులకు, అంగన్వాడి టీచర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా రుణ మాఫీ చేయాలి

- జీవో 567 తో సమస్యలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందర్నీ రుణవిముక్తులను చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని, ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ అనేది సాహౌ సోపేతమైనదేనని, దాన్ని తాము స్వాగతించామన్నారు. తొలుత ప్రతి రైతుకూ రూ.2లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని, అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదన్నారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఏక కాలంలో రూ.2 లక్షలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. రుణమాఫీ 40శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం రుణం తీసుకున్న ప్రతిరైతుకు రుణమాఫీ వర్తింపచేయాలన్నారు. రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు జిల్లాలో క్యాబినేటు సబ్‌కమిటీ అభిప్రాయాలు సేకరించిన రైతు పెట్టుబడికి భరోసా నిధులను ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనది కాబట్టి రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబీమా స్కీమ్‌కు ప్రభుత్వం వెంటనే ప్రీమీయం చెల్లించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మొత్తం నల్లగొండ జిల్లాలో రైతులకు పట్టెదారుపాస్ పుస్తకాలు 5 లక్షలా 42 వేలా 306 ఉండగా ఇప్పటి వరకు 1,71,781 మంది రైతులకు రుణమాఫీ అయిందన్నారు. మిగిలిన రైతులకు ఎప్పటి వరకు అవుతుందని ప్రశ్నించారు. రేషన్ కార్డులేదని, గ్రూపు ఫొటో లేదని తదితర కారణాలు చూపుతున్నారన్నారు. పహాణీలు, పాస్‌బుక్‌ల మీద తీసుకుని ఇప్పుడు పాస్‌బుక్‌లు లేని వారి రుణాలు కూడా మాఫీ చేయాలని కోరారు. రైతుబంధు నేరుగా రైతుల ఖాతాలో జమవుతున్నప్పుడు రుణమాఫీకి సాంకేతిక సమస్యలను చూపడం సరికాదని సూచించారు. ఇప్పటికైనా షరతుల్లేకుండా ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) నాయకులు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, సిహెచ్. లక్ష్మీనారాయణ, వి. వెంకటేశ్వర్లు, ఎండి సలీం, పి నర్సిరెడ్డి, అవిశెట్టి శంకరయ్య, జిట్టా నగేష్, బొజ్జ చిన్నవెంకులు, ఎం రవినాయక్, కంబాలపల్లి ఆనంద్, నన్నూరి వెంకటరమణారెడ్డి, దండెంపల్లి సత్తయ్య, రొండి శ్రీనివాస్, వెంకన్న, నాంపల్లి చంద్రమౌళి, మల్లం మహేష్, సరోజ, పద్మ, సైదులు, మన్నెం బిక్షం, గోవర్ధన, కుంభం క్రిష్ణారెడ్డి, పెద్దులు, అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను...
ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపుపోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో రూ.3కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికిఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని, 1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు, డాక్టర్లు చదువుకున్నారని, అలాంటి పాఠశాల అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహించడం తనను కలిచివేసిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల తో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000 కు పెరిగిందన్నారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు ఉందని, ఇది రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంపిక అవుతారని, అన్ని విద్యార్హతలు ఉంటాయని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బట్టి విధానం అమలు చేస్తారని చెప్పారు. జిల్లాలో 250 ఎకరాల్లో మహాత్మ గాంధీ యూనివర్సిటీని చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. చదువుకున్న విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి గాను రాష్ట్రంలో 350 కోట్లతో స్కిల్ యూనివర్సిటీని నిర్మించనున్నామని, దానికి ఇటీవల శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో సైతం 20 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. బొట్టుగుడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 10జీపీఏసాధించాలని, వారికి తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని, పదికి 9.7 జీపిఎ సాధించిన వారికి 30 వేల రూపాయలు 9.5 జీపిఎ సాధించిన వారికి 20 వేల రూపాయల నగదును మంత్రి ప్రకటించారు. రెండు రోజుల్లో విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఈఓ బిక్షపతి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

- దేవరకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-దేవరకొండ

సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. గురువారం దేవరకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి అడిగి తెలుసుకుని, పలు రికార్డులు,రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్‌హెచ్‌ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, రోడ్డు ప్రమాదాల పై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా జరగకుండా నిత్యం నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పని చేయాలన్నారు. ఆయన డీఎస్పీ గిరిబాబు, సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పేర్కొన్నారు. మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, ఓఎస్‌డి.ఆచార్య కొప్పుల అంజిరెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని చురుకుదనాన్ని, సామాజిక జీవనానికి తోడ్పడడంతో పాటు ప్రపంచ వేదికలపై నిలబట్టగలిగే అద్భుత రంగంగా అభివర్ణించారు. ధ్యాన్‌చంద్ జీవితం ఆద్యంతం స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి అవమానాలను సైతం భరిస్తూ భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా హరీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది జరగబోవు అంతర కళాశాలల, అంతర విశ్వవిద్యాలయ క్రీడ పోటీలకు సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేని రైతులకు రుణమాఫీ చేసేందుకు చర్యలు

నవతెలంగాణ-చిట్యాల

రేషన్ కార్డు లేని రైతులకు రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం మొత్తం 1886 మంది రైతులకు రేషన్ కార్డు లేనందున రుణమాఫీ జరగలేదని, గ్రామాల వారిగా వాళ్ల కుటుంబ సభ్యులందరిని తనిఖీ చేసి కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసిన తర్వాత రుణమాఫీ యాప్‌లో అప్లోడ్ చేసి వీరందరికీ రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సీఐటీయూ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ - క్లాక్‌టవర్

ఈ నెల 31, సెప్టెంబర్ 1న సీఐటీయూ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న రాజకీయ వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.కార్మికులు ఎదుర్కొంటున్న సరళీకృత ఆర్థిక విధానాలు వాటి దుష్ఫలితాలు, నూతన కార్మిక చట్టాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడేందుకు యూనియన్లను నిర్మాణయుతంగా పటిష్టంగా చేసుకొనుటకు రాజకీయ అవగాహన పెంచుటకు ఈ క్లాసులు ఉపయోగపడుతాయన్నారు. ఈ క్లాసులకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఎంపిక చేసిన ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం

- కార్యదర్శి పోస్టు ఖాళీ
- కనిపించని ప్రత్యేకాధికారి



నవ తెలంగాణ- నకిరేకల్

గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులకు విన్నవించి పరిష్కారం చేసే దిశగా ప్రతి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం పై మండలంలోని నెల్లిబండ గ్రామంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. నెల్లిబండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న స్వాతి సెలవులో ఉండగా గత 25 రోజులుగా ఈ గ్రామానికి కార్యదర్శి లేకుండా పోయారు. ఇన్చార్జి కార్యదర్శి లేకపోవడంతో ప్రజావాణి కార్యక్రమానికి సైతం ఎవరు రావడం లేదు. దీంతో గురువారం జరిగిన ప్రజావాణికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త తో పాటు గ్రామపంచాయతీ ఇద్దరు సిబ్బంది మాత్రమే హాజరైనారు. ఇటీవల సమీప గ్రామ కార్యదర్శికి నెల్లిబండ కార్యదర్శిగా ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వగా తిరస్కరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న అనంతరెడ్డి కూడా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కాకపోవడం గమనార్హం.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బకలవాడ పాఠశాలలో గురువారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. ఆనాడు విద్య కోసం చాలా దూరం నడిచి పాఠశాల విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ డైరెక్టర్ పంగ సైదులు శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు క్రీడాంశాలు నిర్వహించగా, ఇదే పాఠశాల యందు పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నల్ల మేకల వెంకయ్య 4వేలతో బహుమతులు ఏర్పాటు చేయగా వాటిని, గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల అందజేశారు

శ్రీప్రకాశ్ స్కూల్‌లో నేషనల్ స్పోర్ట్స్ డే

మండలంలోని అవంతిపురం శ్రీప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను గురువారం జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లిజార్డ్ మేజర్ ధ్యాన్ చంద్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.రమాకాంతారావు కేక్‌ను కట్ చేసి మాట్లాడుతూ నేడు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులకు స్వీట్లు అందజేసి స్పోర్ట్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, జోజి, ఉపాధ్యాయులు ప్రకాష్, యాదగిరిరావు, విజయకుమార్, కే రామచంద్రరావు, కె.భానుమతి పాల్గొన్నారు.

నీడనిచ్చే మొక్కల పంపిణీ పూర్తి

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ- నకిరేకల్

నీడనిచ్చేచెట్లుఎండిపోతున్నయి శీర్షికతో గురువారం నవ తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆరు రోజులుగా పంపిణీకి నోచుకోకపోవడంతో ఎండలకు నీడనిచ్చే మొక్కలు ఎండిపోతున్నా కూడా అధికారులు పట్టించుకోకపోవడం పాఠకులకు విధితమే. గురువారం నోముల గ్రామపంచాయతీకి 250, మండలాపురం 100, మంగళపల్లి 200, చందుపట్ల 250, పాలెం 110, తాటికల్ 250 మొక్కలను ఒక్కరోజే పంపిణీ చేశారు.

గుమ్మడవెల్లిలో బోనాలు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



శ్రావణమాసం పురస్కరించుకొని మండల పరిధిలోని గుమ్మడవెల్లి మరియు ఆయా గ్రామాలలో ప్రజలు బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. బొడ్రాయి, ముత్యాలమ్మ పోలేరమ్మ ,మైసమ్మ వంటి గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజలంతా వ్యవసాయ పొలాల వద్దకు వన మహోత్సవానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బోడ యాదయ్య, గుండెబోయిన లింగం యాదవ్, ముక్కమల్ల రాజలింగం, మిద్దె శ్రీను, పంగ యాదయ్య బొడ్డుపల్లి లాలయ్య సంజీవ, యాదయ్య, ఆదిరాల శ్రీను, శివర్ల పెద్దయ్య, ఎల్లయ్య, పంగ రాము, వెంకటయ్య , రామయ్య రాము తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థత

- తరచూఫుడ్ పాయిజన్ అవుతున్నా పట్టించుకోని విద్యా శాఖ అధికారులు
- ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులకు అర్ధరాత్రి ఫోన్ చేసి తీసుకెళ్లాలని చెప్పిన సంబందింత స్టాఫ్
- లాంగ్ లీవ్‌లో రెగ్యులర్ ఎస్ఓ ఉమాదేవి



నవతెలంగాణ -శాలిగౌరారం

ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన విద్యాలయాలు కాస్త సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యార్థులకు తరచూ ఆరోగ్య సమస్యలు వస్తూ అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితి మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొంది. కేజీబీవీలో తరచూ ఫుడ్ పాయిజన్ అవుతూ విద్యార్థినులు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకోకుండా ఎస్ఓ, స్టాఫ్ వ్యవహరిస్తున్నట్టు, తమ పిల్లల ప్రాణాలతో చెలగాట మడుతున్నారని విద్యార్థినుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఉడికి ఉడకని అన్నంలో తరచూ పురుగులు వస్తున్నాయని ఎస్ఓకు తెలియజేస్తే పట్టించు కోకుండా ఈ విషయం బయటికి తెలియజేయకుండా విద్యార్థి నుల నోరు కట్టేస్తున్నట్టు సమాచారం.బుధవారం రాత్రి పలువురు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థత కి గురి కావడం తో దగ్గరలోని పీహెచ్‌సీలో చూపించకుండా వాళ్ల పేరెంట్స్ కి కాల్ చేసి వెంటనే మీ పిల్లలను తీసుకెళ్లండి, ఏమైనా జరిగితే మాకు సంబంధం లేదని హుకుం చేసి జారీ చేసినట్టు సమాచారం.

విద్యార్థుల పరిస్థితి విషమించడంతో నకరేకల్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం.

ఫుడ్ పాయిజన్ అవుతున్నా పట్టించుకోని విద్యా శాఖ అధికారులు

కేజీబీవీ బాలికల పాఠశాలలో నిత్యం బాలికలకు ఫుడ్ పాయిజన్ అవుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. విద్యార్థినులు అస్వస్థతకు గురువైన సందర్భంలో ఏదో ఒక సాకు చెప్పి పాఠశాల అధికారులు తప్పించుకుంటున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం ఇవ్వడం లేదు పేరెంట్స్ ఆవేదన

కేజీబీవీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి పై తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పేరెంట్స్ మాట్లాడుతూ కేజీబీవీలో తమ పిల్లలకు రక్షణ లేదని, తాము చాలా సమస్యల తో దూరం వెళ్లి బతుకుతున్నామని, అనారోగ్య సమస్యల పై మాకు ముందస్తు సమాచారం ఇవ్వట్లేదని,తమ పిల్లలతో మాట్లాడదామని కాల్ చేసిన పిల్లలకు ఫోన్ ఇవ్వరని దాంతో మాకు వాళ్ల మంచి చెడు ఎలా

తెలుస్తాయని వాపోయారు. కేజీబీవీలో తమ పిల్లలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, అన్నంలో తరచూ పురుగులు వస్తున్నాయని, అన్నం ఉడికి ఉడకనట్టుగా కూర లలో నాణ్యత లేదని , బాత్ రూమ్ సమస్య లతో పాటు చాలా సమస్యలు ఉన్నాయని , ఈ సంబందింత సమస్యల పైన ఎస్ ఓ మేడమ్ ను కలుద్దామని వెళ్లిన లోనికి ప్రవేశం ఉండదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

బుధవారం రాత్రి అస్వస్థత గురైన ఒక విద్యార్థిని పేరెంట్స్ నవతెలంగాణతో మాట్లాడుతూ మా కూతురు ఆరోగ్యం పట్ల ముందస్తు సమాచారం ఇవ్వకుండా కండిషన్ సీరియస్ అయ్యాక తమ మీదికి వస్తుందని భయంతో స్టాఫ్ మాకు సమాచారం ఇచ్చారని, తాము 200 కిలోమీటర్ల దూరం లో ఉన్నామని చెప్పినప్పటికి కచ్చితంగా రావాలని హుకుం జారీ చేసారు.దాంతోమా కూతురు సీరియస్ కండిషన్‌లో ఉన్నదని రూ.15వేలు కిరాయి మాట్లాడి రాత్రికి రాత్రే కార్ లో వచ్చామని వాపోయారు.ఇలాంటి పరిస్థితి శాలిగౌరారం కేజీబీవీలోనే ఉందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల పై, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఎస్ఓ, సంబందింత స్టాఫ్ పై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిలు,తల్లిదండ్రులు కోరారు.

లాంగ్ లీవ్‌లో రెగ్యులర్ ఎస్ ఓ ఉమాదేవి

విద్యార్థుల బాగోగులు చూసుకోవాల్సిన రెగ్యులర్ ఎస్వో ఉమాదేవి నిత్యం సెల్లులో ఉండడం ఇక్కడో ప్రత్యేకత. సంబంధిత అధికారి లాంగ్వేజ్ లో ఉన్నప్పుడు ఆమె స్థానంలో మరో రెగ్యులర్ అధికారిని ఎందుకు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. నిత్య సమస్యలతో సతమతమవుతున్న ఈ పాఠశాలపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఎందుకని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాం

కేజీబీవీ ఇన్‌చార్జి నాగరాణి

కేజీబీవీలో సమస్యలు ఉన్నమాట వాస్తవమే. గత కొన్ని రోజులుగా వైరల్ జ్వరాలు వస్తున్నాయి. ఇంతకు ముందు పిల్లలందరికి వైద్య పరీక్ష లు నిర్వహించాం. మళ్ళీ కూడా నిర్వహిస్తాం.

కాంగ్రెస్‌లో చేరిన కలకోవ మాజీ సర్పంచ్



నవతెలంగాణ-మునగాల

కలకోవ గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లా డుతూ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేస్తున్న అభి వృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జై పాల్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఫార్మసీ విద్యార్థిని మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి



రోడ్డు ప్రమాదంలో బీఫార్మసీ విద్యార్థిని మృతిచెంది, మరోకరికి తీవ్రగాయాలైన ఘటన మండల పరిధిలోని అప్పన్నపేట శివారులో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి స్రవంతి(21) కోదాడులోని తేజ కళాశాలలో బీఫార్మసీ ఫైనలియర్ చదువుతోంది. తన బంధువైన బంకు నాగరాజు (24) బైక్‌పై అప్పన్నపేట శివారులో వస్తున్నారు. మద్యం మత్తులో లారీ నడుపుతున్న డ్రైవర్ వెనుకనుంచి వేగంగా వచ్చి నాగరాజు బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్రవంతి అక్కడికక్కడే చనిపోగా, నాగరాజుకు తీవ్రగాయాలయ్యాయి. వారిని హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగరాజు స్వగ్రామం పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం, నాగరాజు కోదాడులో హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో స్రవంతిని నాగరాజు తన ఇంటికి తీసుకెళ్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

షరతుల్లేకుండా.. రుణమాఫీ చేయాలి

- తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కాంగ్రెస్ హామీ మేరకు ఎలాంటి షరుతుల లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ



సూర్యాపేట రూరల్..

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి నెలకొంది అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని అన్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని, ఎన్నికల వేళ ఏకకాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రిలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదు అన్నారు. సూర్యాపేట జిల్లాలో లక్షలాది మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడతల్లో కలిపి కొద్దిమంది మంది రైతులకు రుణమాఫీ అయిందని అన్నారు. రాష్ట్రంలో 42 లక్షలు రైతుల అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. జిల్లాలో 1 లక్షల 55 వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. మండలం, బ్యాంకులు, సోసెటి వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని కోరారు. రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీలో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదు అని అన్నారు. రైతు భరోసా వెంటనే విడుదల చేసిరైతులను ఆదుకోవాలని కోరారు. అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నా పేద, బడుగు బలహీన వర్గాల రైతాలకుపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు నారాయణ వీరారెడ్డి, నాగిరెడ్డిశేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, సీపీఐ(ఎం) వన్‌టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్,నల్ల మేకల అంజయ్య, కే.లింగయ్య, జి.పుల్లయ్య, కోడి ఎల్లయ్య, కొల్లూరి బాబు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్..

పెన్‌పహాడ్ : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ హామీ మేరకు రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగి నరసయ్య, మండల కార్యదర్శి రుణపంగ కృష్ణ, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, లక్కపాక ముత్తయ్య, జిల్లా నాయకులు కోడి ఎల్లయ్య, అంజిమల్ల సైదులు, మండల నాయకులు ఉపేందర్, రామలింగయ్య, పుల్లయ్య, వెంకన్న, సోమలు, శ్రీరాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోతె: ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కొన్ని చోట్ల 15 శాతం రుణమాఫీ కాలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుండ గాని ఏసు



మోతె..

నాగం మల్లయ్య చర్లపల్లి మల్లయ్య సోమగాని మల్లయ్య బానోతు లచ్చిరాం అండం వెంకటమ్మ ఎల్లబోయిన రామ్మోహన్ రావు ఎం ఉపేందర్ సైదులు పాల్గొన్నారు.

మునగాల: అర్హులందరికీ 2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. అనేక సాకులతో మెజార్టీ రైతాంగానికి నేటికీ రుణమాఫీ అందలేదన్నారు. అనంతరం స్థానిక తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. ఈ దర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చంద్ర చం ద్రయ్యరైతు సంఘం నాయకులు ఎస్కే సైదా, స్టాలిన్‌రెడ్డి, సోంపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, సుంకర పిచ్చయ్య, తుమ్మ సతీష్, గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, మండవ వెంకటాద్రి, బొళ్ళ కృష్ణారెడ్డి, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, ఆరె శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

మద్దిరాల: షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కి వినతి పత్రం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ మండల నాయకులు పోలోజు సైదులు, పాతూరు మల్లారెడ్డి,చిదిరాల నారాయణ, మోషె, వీరయ్య, కొంపెల్లి నాగయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పూర్తిగా రైతు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల తాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తాశీల్దార్ సైదులుగౌడ్‌కు మెమోరాండం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి మచ్చ సోమయ్య అలవాల శ్రీధర్ ఎడ్ల సైదులు మిర్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : రైతులకు షరతులు లేని రుణాలు ఇవ్వాలి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చుట్టుకొండ బసవయ్య అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంచార్జ్ తహసీల్దార్ సూరయ్యకి మెమోరాండం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, రైతు సంఘం



కోదాడ రూరల్..

జిల్లా కమిటీ సభ్యులు ఏ వీరాంజనేయులు, జి మరియన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్‌టౌన్: రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసాను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ కొమ్మ యోన, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, సాంబయ్య, రేపాకుల వీరస్వామి, మాడూరి నరసింహ చారి, షేక్ సైదా, షేక్ ఖాసిం, చింతకాయల సీతయ్య, భానోత్ వెంకటేష్ నాయక్, పంగ వెంకటి, ఫంగ కృష్ణ ,ఇంటి తిరపయ్య, గుంజ లక్ష్మయ్య, రవి, కాసాని వీరస్వామి, మీసాల వీరబాబు, అబ్బురాం, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రైతులందరికీ బేశరత్తుగా రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. గురువారం నాగారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. రైతులు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకుల ముందు క్యూలైన్‌లో నిలబడాల్సిన వస్తుందని అన్నారు. రోజుకో మాట మాట్లాడి రైతులను



మునగాల..

ఇబ్బందులకు గురి చేయకుండా రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని, లేని పక్షంలో రైతులను కలుపుకొని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులుకడెం లింగయ్య, సిపిఎం మండల కార్యదర్శికడెం కుమార్,మండల కమిటీ సభ్యులుకండె బిక్షం, ఎల్లమ్మ, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో పూర్తిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహరావు అన్నారు. గురువారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ద్రవకుమార్ వ్యవసాయ కార్యాలయం ఏవో శ్రీధర్‌లకు



నేరేడుచర్ల..

ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీని ఒకే దాపాలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి వీరమల్లు రైతు సంఘం మండల అధ్యక్షులు లింగయ్య గద్దపాటి కిరణ్ అమరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కంట్లమయ్య కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య,ముత్తయ్య,ఉప్పుల సోమయ్య,విష్ణుమూర్తి,దేవరాజ్,ఓరుగంటి అంతయ్య, వెంకులు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల..

మఠంపల్లి: ఏటువంటి షరతు లేకుండా రూ.2 లక్షల మాఫీ చేయాలని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాండునాయక్, కోటయ్య, పొడిచేటి రాము తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ :

కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో భాగంగా రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జ శ్రీను, బత్తుల జనార్ధన్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కామ పరమేష్, బాణాల విజయ్, కొల్లు జనార్ధన్, జటంగి లింగయ్య, కూసు సైదులు అంజపల్లి లక్ష్మియ్య 'రాఘవులు, ఇంద్రారెడ్డి సామ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతు రుణమాఫీ రాజకీయరంగను కులుముకుందని సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ చెరకు యక లక్ష్మి ఆరోపించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎల్లంల అవిలయ్య శిగ వెంకన్న శ్రీను నిమ్మరగోటి అబ్బులు సంపతి వెంకన్న శిగ శ్రీకాంత్ బిక్కినేటి వెంకటేష్ జమడగుంట్ల కృష్ణయ్య భద్రయ్య, సరోజ, సుధాకర్ పాల్గొన్నారు.

గరిడేపల్లి: పూర్తిగా రుణమాఫీ చేయాలంటూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిఎస్‌కె యాకూబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యాకూబ్ మాట్లాడారు. వెంటనే రెండు లక్షల అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య బొల్లెపల్లి శ్రీనివాస్ జనాల సోమయ్య కె వెంకటరెడ్డి దోసపాటి సుధాకర్ లచ్చిరెడ్డి వీరారెడ్డి సైదులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, అధికారులకు దిశానిర్దేశం


నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తెజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ బియస్ లత, అర్డిఓ వేణుమాదవ్, జడ్పీ సీఈవో అప్పారావు,డిల్ పిఓ యాదగిరి, నారాయణరెడ్డిపాల్గొన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి


నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి బోనమెత్తి గురువారం మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చివ్వెంల



ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన బోడపట్ల జాను(42) తన మోటార్ సైకిల్ పై సూర్యాపేటకు వెళ్తుండగా మండల కేంద్ర సమీపంలోని దీవెన ఫార్మసీ వద్ద ఖమ్మం సూర్యాపేట రహదారిపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ మోటార్ ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన జానును సూర్యాపేట జనరల్ ఆస్పత్రి తరలించగా.. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య సరిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. వెంకటరెడ్డి తెలిపారు.

చదువుతో పాటూ క్రీడలపై శ్రద్ధ పెట్టాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విద్యార్థులు చదువుకి మాత్రమే పరిమితం కాకుండా క్రీడలు మీద కూడా శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం(మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు)సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా సంబరాలు కార్యక్రమాన్ని ధ్యాన్ చంద్ ఫొటోకి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నుండి రాగానే మైదానం బాట పట్టాలని, ఆటలతో శారీరకంగా, మానసికంగా ధ్రుడత్వం పొందవచ్చని కలెక్టర్ అన్నారు.క్రీడలు ద్వారానే దేశం సత్తా ప్రపంచానికి తెలియజేయవచ్చని ,క్రీడలలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విజేతలుగా రానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కానీ ప్రస్తుతం ఎవరు క్రీడలపై ఆసక్తి చూపటం లేదని, తల్లిదండ్రులు



పాఠశాల స్థాయి లోనే తమ పిల్లల్ని సెలవు దినాలలో వారికి నచ్చిన క్రీడలలో ప్రావీణ్యం పొందేలాగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి. రామచంద్రరావు,డి.ఈ.ఓ. ఆశోక్,సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి, టి.యస్.జి.ఓ. కార్యదర్శి శ్యామ్, పిఈటిలు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అప్పారావు
- అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శిరీష

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి అప్పారావు, అడిషనల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రజా వేదికలో గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ 16 గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులకు మొత్తం ఖర్చు 43997515 రూపాయలు కాగా, కూలీల వేతనాలు 43333709 రూపాయలు, సామాగ్రి 663806, ఫారెస్ట్ 637955 ఖర్చులు అయినాయి అని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ ఈ నెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగింది అన్నారు. గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందిని, కార్యదర్శులకు వారు చేసిన తప్పులను తెలియజేశారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడం వలన వారికి పెనాల్టీ 29500 రికవరీ 49164 రూపాయలు వేయడం జరిగింది అన్నారు. మస్టర్ లలో సంతకాలు లేక నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివి రామచందర్ రావు, ఎంపివో పాండురంగన్న, ఏపివో లింగారెడ్డి, ఏపీఎం ఆశా, ఏపీవో టానియా, ఈసీ నాగేశ్వరరావు, ఎస్ఆర్‌పి రాఘవులు, సతీష్, అన్ని గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో సేవల గురించి తెలుసుకున్నారు. నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా మండల కేంద్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల పనుల పరిశీలన, అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు సాగర్ ఫ్యాక్టరీలో ఏర్పాటు



చేసిన హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. వీరీ వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ మంగ రాథోడ్, ఆర్ అండ్ బి అధికారులు రమేష్, సతీష్, ఆర్ఐ జానీభాష తదితరులు ఉన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

- ప్రెస్ అకాడమీ చైర్మెన్ కే శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు మంజూరి ప్రక్రియను త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించనున్నారని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు హుజూర్నగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఐజేయు అధ్యక్షుడు కోలనాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఐఎన్‌పిఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మూడుసార్లు చర్చలు జరిపామన్నారు. హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేశామన్నారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు విషయంలో సీఎం ప్రకటన చేస్తారన్నారు. ఈ సందర్భంగా కోలా నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోల ఉదయభాను పోటు ఉపేందర్ దంపతుల ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు నూకల నరేందర్ రెడ్డి బి శ్రీనివాసచారి ఎస్కే జానీ దేవారం వెంకటరెడ్డి ఇందిరాల రామకృష్ణ ఇట్టి మల్ల రామకృష్ణ అంజయ్య ఎస్. కే నాగుల్ మీరా బాదే రాము ఏ వెంకటేష్ పాల్గొన్నారు.

బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని తాటిపాముల గ్రామం నుండి వస్తా కొండూరు గ్రామానికి వెళ్లే దారిలోని బిక్కేరు వాగు పైన బ్రిడ్జి నిర్మాణం, చెక్ డాం కోసం ఐబీ అధికారులు డిజైనింగ్ చేయడానికి గురువారం బిక్కేరు వాగును పరిశీలించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో తాటిపాముల గ్రామంలోని బిక్కేరు వాగు నుండి గుండాల మండలం వస్తా కొండూరు గ్రామానికి వెళ్లే దారిలోని వాగులో చెక్‌డాం దానిపైన వాహనాలు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.15 కోట్ల నుండి రూ.20 కోట్ల నిధులతో నిర్మించడానికి డిజైనింగ్‌ను పరిశీలించారు. ఈ వాగు పైన బ్రిడ్జి నిర్మించినట్లయితే యాదాద్రి భువనగిరి జిల్లాకు. ఆలేరు, గుండాల మండలంలోని వస్తా కొండూరు బండ కొత్తపెల్లి పెద్దపడిశాల గ్రామాల ప్రజలు తాటిపాముల గ్రామం నుండి తిరుమలగిరి మండల కేంద్రానికి రావడానికి దూరం తప్పి సులువుగా ప్రయాణం చేయడానికి అవకాశం ఉంటుంది. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఇబ్బంది లేకుండా ఉంటుంది. డిజైనింగ్ పరిశీలనకు ఐబి చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, ఎస్ ఈ ఈ శివధర్మతేజ, ఈ సత్యనారాయణ, డి సత్యనారాయణ, ఏఈ లు కాంగ్రెస్ మండల నాయకులు ఎర్ర యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, బోయపల్లి కిషన్, నాయిని నర్సయ్య పాల బిందెల లక్ష్మయ్య, సజ్జన్, కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'దివీస్' వారి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

దివీస్ ల్యాబరేటరీ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని గోకారం ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాజీద్ అన్నారు. గురువారం మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 134 మందికి సుమారుగా రూ.3,31,446 విలువ గల స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్,వాటర్ బాటిల్స్, షూ పంపిణీ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ



దివీస్ యాజమాన్యం వారు ఈ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేసి వారిని ప్రోత్సహిస్తున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, సందీప్, సురేందర్, కృష్ణవేణి, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పిలాయిపల్లికి తమ్మనేనివీరభద్రం రాక

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మహోజ్వల చరిత్ర గలిగిన వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో పిలాయిపల్లి ప్రాంతానికి వన్నెతెచ్చిన అమరజీవి కళ్లెం వీరారెడ్డి స్మారక భవనం నేడు ప్రారంభోత్సవానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ హాజరవుతున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన ప్రారంభో త్సవానికి గ్రామపెద్దలు, శ్రేయోభిలాషులు, పార్టీ సభ్యులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

షరతుల్లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని, గ్రామ సభల ద్వారా టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం భువనగిరి ఆర్డీవో కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కోసం తక్షణమే 13 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని కోరారు.సగం మంది రైతులకే మాఫీ కావడం వల్ల మిగతా సగం మంది రైతులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ అన్ని పనులు మాని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రుణమాఫీ కోసం 45 వేల కోట్ల రూపాయలు అవుతుందని అంచనాకొచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయలు



గుండాలలో...

విడుదల చేస్తామని చెప్పికేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసిందన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి వాటిని సవరించాలని డిమాండ్ చేశారు. రైతు వేదికల ద్వారా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభలు నిర్వహించి సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరారు.అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 మాసాల అవుతున్న రెండు సీజన్లకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బొమ్మలరామారం మండల కార్యదర్శి రాకల శ్రీశైలం, నాయకులు ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, అబ్దుల్లాపురం వెంకటేష్, వనంరాజు,సిలివేరు ఎల్లయ్య కొండా అశోక్, కూకుట్ల కృష్ణ, చింతలశివ, వడ్డబోయిన వెంకటేష్, మచ్చ భాస్కర్, ఐతరాజు కిష్టయ్య, పండాల మైసయ్య, బోడ



భువనగిరిలో...

ఆంజనేయులు బందెల ఎల్లయ్య, మోకు దేవేందర్‌రెడ్డి, రంగా కొండల్, కడారి కృష్ణ, ముత్యం ప్రకాష్, పాలడుగు రవి , గోరేమియా పాల్గొన్నారు.

గుండాల: రూ.2 లక్షల వరకు ఉన్న ప్రతి రైతు పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసిన వాగ్దానం ప్రకారం షరతుల్లేకుండా లేకుండా నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని,షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకొక ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం డిప్యూటీతహసీల్దార్ నీలిమకు అందజేశారు.ఈకార్యక్రమంలో



మోత్కూరులో...

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,మహమ్మద్ ఖలీల్,మల్లెబోయిన బాలయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, ఏక కాలంలోనే, రైతులందరికి రెండు లక్షల రుణమాఫి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు జరిపిన రుణమాఫీ కేవలం 50 శాతం మంది రైతులకే వర్తించిందన్నారు. చాలామంది రైతులు రుణమాఫి కోసం, బ్యాంకులు, రెవిన్యూ, రైతువేదికల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పసునూరి చంద్రారెడ్డి, కురిమిటి యాదయ్య, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ,పిట్టల చంద్రయ్య, సైదులు, మాంద్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో ఎలాంటి షరతులు



చౌటుప్పల్‌లో...

లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి డిమాండ్‌చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకం అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. సాంకేతిక కారణాలతో బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారుఅనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, మద్దెల రాజయ్య, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాస్‌చారి, సిర్పంగి స్వామి, దోడ యాదిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, రాగీరు కృష్ణయ్య, బోయిని ఆనంద్, పల్లె శివకుమార్, బోయ యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయ సుందరీకరణకు చర్యలు తీసుకోవాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చారిత్రాత్మతకు నేలవైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర ఆలయం సుందరీకరణకు, పురవాస్తు శాఖ నడుం బిగించాలని, ఆలయ పూర్వ వైభవాన్ని తీసుకురావాలని గవర్నర్ జిష్ణు దేవశర్మ, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులకు సూచించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీ సోమేశ్వర ఆలయం, జైన దేవాలయాలను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి సందర్శించారు. శ్రీ సోమేశ్వర ఆలయం,జైన దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు సోమయ్య ,చందు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం శ్రీసోమేశ్వరాలయం, దేవాలయ ప్రాంగణంలో పురావస్తు శాలలో ఉన్న విగ్రహాలను పరిశీలించారు. విగ్రహాల వివరాలు, శాసనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయ ఆర్కిటెక్చర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు.శాసనాలలో ఉన్న లాంగ్వేజ్ లిపీని, ప్రజలకు అర్థమయ్యేలా పొందుపరచాలని సూచించారు. పురావస్తు శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, రంగాచారి, నాగలక్ష్మి ఆలయ చరిత్ర గురించి గవర్నర్‌కు వివరించారు. అంతకుముందు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతకె.జెండగే,డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర జైన దేవాలయం వద్ద గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ జైన దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలను, ఆలయ చరిత్ర సాంస్కృతి, ఇతర అంశాల గురించి మేనేజర్ జైన్ ప్రకాష్‌ను గవర్నర్కు వివరించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని గవర్నర్కు స్వాగతం పలికారు.ఆలయ అధికారులు మేళ తాళాలతో గవర్నర్కు స్వాగతం పలికారు.

పోలీసులు బందోబస్తు

పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున గవర్నర్‌ను చూసేందుకు తరలివచ్చారు.గవర్నర్ రాక సందర్భంగా కొలనుపాక గ్రామం నుండి, ఆలేరు బైపాస్ వరకు అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, ఆర్డీవో అమరేం దర్‌రెడ్డి, ఆలేరు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాదులు, జైన దేవాలయ మేనేజర్ ప్రకాష్ జైన్ , ఏపీఎం మీనా పాల్గొన్నారు.

స్వర్ణగిరిని దర్శించుకున్న గవర్నర్

భువనగిరిఅర్బన్ : భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నర్‌కు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి స్వాగతం పలకగా ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డీసీపీ రాజేష్‌చంద్ర, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కష్టారెడ్డి, ఎల్లముల జంగయ్య, నానం కష్ణ, పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంగా సాంస్కృతిక పరంగా జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందింది

భువనగిరికలెక్టరేట్ :ఆధ్యాత్మికంగా, సాంస్కృతి పరంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎంతో ప్రసిద్ధి చెందిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో



భువనగిరిలో..

జిల్లాకు చెందిన వివిధ రంగాలలోని ప్రముఖులతో, జిల్లా అధికారులతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల పనితీరు చాలా ప్రభావవంతంగా ఉందని, ఉపాధి హామీ పనులలో గ్రామాలలో ఎక్కువ పనులు కల్పించడం అభినందనీయమన్నారు.ఈ జిల్లాలో పద్మశ్రీ అవార్డులు పొందిన వారు ఎక్కువగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చేనేత సంస్కృతి చాలా గొప్పదని, చేనేత రంగంలో జిల్లా ప్రపంచ ప్రసిద్ధి గాంచిందని, చేనేతను అందరూ ప్రోత్సహించాలన్నారు. వివిధరంగాలలో ప్రసిద్ధులైన జిల్లాకు చెందిన అవార్డు గ్రహీతలను ఆయన అభినందించారు. కళాకారులు ఈ సందర్భంగా తాము కృషి చేసిన రంగాలలో సాధించిన ఫలితాలను గవర్నర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య సమరయోధులు మన్నె గోపాల్‌రెడ్డి, కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోమ్లానాయక్‌లను గవర్నర్ వారి వద్దకే వచ్చి శాలువాలతో సత్కరించారు. ముందుగా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈసమావేశంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జాయింట్ సెక్రటరీ జె.భవానీ శంకర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఉన్నతాధికారులు ఉన్నారు. కార్యక్రమానంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ వందన సమర్పణ గావించారు.

అవార్డు గ్రహీతలను కలిసిన గవర్నర్...

రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన అవార్డు గ్రహీతలను కలుసుకున్న వారిలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, నారాయణపురం, గజం అంజయ్య, నారాయణపురం, చింతకింది మల్లేశం, ఆలేరు, డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, ఎల్లంకి, కేతావత్ సోమ్లానాయక్, సూరేపల్లి తండా, సంత్ కబీర్ అవార్డు గ్రహీత జెల్ల వెంకటేశం, కొయ్యలగూడెం, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్.గోపి, భువనగిరి, కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డాక్టర్ గడ్డం మోహనరావు, బొమ్మలరామారం, రాష్ట్ర ప్రభుత్వ యువ పురస్కార గ్రహీత తిరునగరి శ్రీనివాస్, ఆలేరు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్, వీరవెల్లి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార గ్రహీత శ్రీ రామోజు హరగోపాల్, ఆలేరు, పర్వతారోహకురాలు పడమటి అన్వితారెడ్డి, భువనగిరి, స్వాతంత్ర్య సమరయోధులు మన్నె గోపాలరెడ్డి, దండు మల్కాపురం, నంది అవార్డు గ్రహీత ఎం.డి.అబ్దుల్, ఆలేరు, జాతీయ ఉత్తమ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, గుండాల, రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట పురస్కారగ్రహీతలు అభినయ శ్రీనివాస్, మోత్కూర్, కడారి శ్రీనివాస్, గుండాల, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు, వడపర్తి, శరత్ చంద్ర చటోపాధ్యాయ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ షేక్ అబ్దుల్ ఘని, భువనగిరి, కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత దుద్యాల శంకర్, కొయ్యలగూడెం, కీర్తి పురస్కార గ్రహీత డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రామన్నపేట, తెలుగు విశ్వవిద్యాలయం పురస్కార గ్రహీత లింగంపల్లి రామచంద్ర, ఆలేరు ఉన్నారు.

29 నుంచి సెప్టెంబర్ 4 వరకు పింఛన్లు పంపిణీ

- డీఆర్‌డీఓ నాగిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని సమస్తచేయూత / ఆసరా పింఛనుదారులు అనగా (వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, చేనేత, కల్లుగీత, ఒంటరిమహిళ, బీడీ కార్మికులు, బీడీ టేకేదార్) పింఛనులు ఈ నెల 29 నుండి సెప్టెంబర్ 04 వరకు పోస్టల్ శాఖ వారు పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి తెలిపారు. జిల్లాలోని పింఛనుదారులందరు పింఛను పొందుటకు మధ్య దళారులను నమ్మొద్దన్నారు.నేరుగా సంబంధిత పోస్టల్ శాఖ వారి నుండి పింఛను డబ్బులు తీసుకోవాలని, పింఛను పొందుటకు ఎటువంటి సొమ్ము ఎవ్వరికి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.పింఛను మొత్తము సొమ్ము రూ.16లతో సహా అడిగి తీసుకోవాలని కోరారు.

నేడు పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం 10 గంటలకు కమలమ్మ జనార్దన్ ఫంక్షన్‌హాల్‌లో పట్టణ పద్మశాలి సంఘం, యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారానికి పద్మశాలిలు హాజరుకావాలని, పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు పాశికంటి



శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బింగి నరసింహులు , బేతి రాములు , ఆడెపు బాలస్వామి , కందగట్ల నరేందర్, ఎలగందుల సురేష్, గుజ్జఅశోక్, భేతి శ్రీనివాస్, చిట్టి మిల్ల వెంకటేశం, చింతకింది సిద్ధులు , రేగోటి వెంకటేశం, మెరుగు కృష్ణ , మంగళపల్లి వెంకటేష్ , దూడం లక్ష్మీనారాయణ , మెరుగు శ్రీధర్ పాసికంటి శ్రీనివాస్ , గిరి , ఆడెపు రాములు, బేతి బాలరాజు, కటకం మల్లేష్, చింతకింది మార్కండేయ, ఆడెపు పురుషోత్తం, దూడం మధు, భోగ శివ, కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-రాజపేట

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్‌యాదవ్ తెలిపారు.గురువారం రాజపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మైనార్టీ సంఘం నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డీజే అనుమతులు లేవని, 11 రోజులలోగా వినాయకుని నిమజ్జనం చేయాలని, మంటపాల వద్ద నిర్వాహకులు తగు సూచనలు పాటించాలని కోరారు. రాత్రి 11 గంటలలోగా వినాయకుని నిమజ్జనం జరగాలని కచ్చితంగా చెప్పారు. ఇతరులు ఇతర మతస్తులు ఇబ్బందులకు గురికాకుండా పండగ జరుపుకోవాలని



సూచించారు. వినాయకుని ఏర్పాటు విషయాన్ని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐలు ప్రకాష్ మైసయ్య, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, ఎర్ర గోకుల జస్వంత్, సుచ్చు శివకుమార్, సట్టు నాని, సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, డాక్టర్ భోగ జ్ఞానేందర్, నరసాపురం తాజా మాజీ సర్పంచి నాగిర్తి గోపి, ఎర్రకోకుల వినోద్, మైనార్టీ నాయకులు తయాబలీ పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులను ఆదుకోవాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ట్రిబుల్‌ఆర్ రింగు రోడ్డులో భూములు, ప్లాట్లు, ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులను ఆదుకోవాలని కోరుతూ గురువారం జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గతంలోనే 65వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణలో వ్యవసాయ భూములు కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు.చిన్న, సన్నకారు, మధ్యతరగతి, పేద రైతులు వ్యవసాయ సాగుకు ఉపయోగపడే కోట్ల విలువైన వ్యవసాయ భూములను కోల్పోయి రైతుల జీవన పరిస్థితులు దెబ్బతిని రోడ్డున పడుతున్నామని తెలిపారు. ఆ భూముల్లో ఖరీఫ్, రబీ రెండు పంటలు పండిస్తూ వ్యవసాయాన్ని నమ్ముకొని బతికే రైతులు ఇప్పుడు భూములు పోతే బతుకుదెరువు లేక ఆత్మహత్యలే శరణ్యమన్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు నష్టం జరుగకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి భూములు, ప్లాట్లకు తగిన నష్టపరిహారం ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, చలమందరాజు, జాల పెద్దజంగయ్య, శ్రీశైలం, వెంకటేశం, యాదయ్య, బస్వయ్య, నర్సింహా, గాలయ్య రంగయ్య, వేణు, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఎల్లప్ప, మార్గం ఎల్లయ్య రాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో బోనాల వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలో గురువారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఆటపాటలు, డప్పు చప్పుళ్లతో శివసత్తుల విన్యాసాలతో పురవీధులగుండా ఊరేగింపు చేశారు.అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, శ్రీ ముత్యాలమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సందగల్ల సతీశ్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అనాథలకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన పాండవుల భరత్‌గౌడ్ శ్వేత దంపతుల కుమార్తె పాండవుల భవిష్య మొదటి జన్మదినం సందర్భంగా బుధవారం అనాథలకు, పేదలకు వనజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం, పౌష్టికాహారం అందజేశారు.భరత్ గౌడ్ శ్వేతలు నిర్వహించిన సేవా కార్యక్రమాల పట్ల రాజపేట మండల జర్నలిస్టులో ఫోరమ్ అధ్యక్షులు ఉప్పల రమేష్, సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు భవిష్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తల్లిదండ్రులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వనజ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటిపారుదల శాఖ మంత్రి జిల్లాకు రాక

భువనగిరి కలెక్టరేట్ :రాష్ట్ర నీటిపారుదల, ఆహార, సివిల్ సప్లయ్ శాఖల మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 30 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12-30 గంటలకు అనాజీపురం న్యూ డైమెన్షన్ స్కూల్‌లో భువనగిరి పార్లమెంట్‌కు సంబంధించిన నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని కలెక్టర్ హనుమంతుకే జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2-30 గంటలకు తిరిగి బయలుదేరి వెళ్లనున్నట్టు తెలిపారు.

ధ్యాన్‌చంద్ స్మారక క్రీడలు



నవతెలంగాణ-భువనగిరి

ప్రసిద్ధ భారతీయ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడలను గురువారం నిర్వహించారు రెండో రోజు క్రీడలను మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి ధనుంజయలు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పోతంశెట్టి వెంకటేశ్వర్లు హాజరైనారు.విధ్యార్థులను ఉద్దేశిస్తు ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు అని తెలిపారు. గెలుపొందిన వారికి మున్సిపల్ చైర్మెన్ చేతులమీదుగా షీల్డ్‌లు, మెమొంటస్, అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ,క్రీడల అధికారి కె.ధనంజనేయులు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ సారథ్యంలో ఇండియా హాకీ జట్టు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నదన్నారు.మెరుపు వేగంతో గోల్స్ చేయడం ధ్యాన్‌చంద్ ప్రత్యేకత అని తెలిపారు.తన ఫుట్‌వర్క్‌తో ఎదుటి ఆటగాళ్లను సులభంగా బోల్తా కొట్టించేవారన్నారు.అతడి జయంతి రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా 2012లో ప్రకటించిందన్నారు.అప్పటి నుండి ఆగస్ట్ 29వ తేదీని నేషనల్ స్పోర్ట్స్ డేగా జరుపుకోవడం మొదలైందన్నారు. వివిధ క్రీడాంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రజల రోజువారీ జీవితంలో ఆటలను భాగం చేయాలనే ఉద్దేశంతోనే స్పోర్ట్స్ డే రోజున ప్రభుత్వాలు క్రీడలకు సంబంధించిన పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందుపట్ల టూ సికింద్రాబాద్ నూతన బస్సు ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి ఉప్పల్ డిపో నుంచి సికింద్రాబాద్ టూ చందుపట్ల డిస్టిక్ బస్సు రోజు 3 విడుతాలగా నుతన బస్సును గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఉప్పల్ డిపో మేనేజర్ హారి కీర్తి శ్రీనివాస్‌శర్మకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చందుపట్ల టూ సికింద్రాబాద్‌కి రాగలదు అందుకు గాను చందుపట్ల గ్రామం నుంచి ఊరిలో ఉన్న విద్యార్థులు ఉపాధ్యా యులు, వ్యాపారులు, యువకులు అత్యధికంగా హైదరాబాద్‌కు పోతున్నారని



వినతిపత్రం అందజేయగా, నూతనబస్సు రూటును ప్రారంభిం చామన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ చైర్మెన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నం పాండు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, మాయ బాల్నసయ్య, పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేష్,నోములకృష్ణారెడ్డి, సుబ్బురు శ్రీశైలం, చీదరకంటిసురేష్, వేముల నరేష్‌పాల్గొన్నారు.

గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ బహూకరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన చుక్క బాబు, చుక్క సందీప్ ఇద్దరు వారి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో సొంత ఖర్చులతో ఫ్రీజర్ బాక్స్ బహూకరించారు. దానిని గురువారం గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అకాల మరణం చెందితే ఫ్రీజర్ బాక్స్ కొరకు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్రీజర్‌బాక్స్ గ్రామానికి అందజేశామన్నారు.అనంతరం వారిని గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వేంపల్ల నర్సిరెడ్డి, చుక్క దేవయ్య, నాగేష్ నాయుడు, సమ్మెట స్వామి, మిడిదొడ్డి రాజయ్య, కురుమిళ్ళ రాజకుమార్, ఎలుక మల్లయ్య, దోమల శ్రీశైలం, పండుగ మల్లేష్, ప్రశాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆలేటి అనిల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఐఎన్‌టీయూసీ యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆలేటి అనిల్ నియమిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి ఆలేరు మండల కేంద్రంలో గురువారం నియామకపత్రం అందజేశారు. యాదాద్రి జిల్లాలో ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆలేటి అనిల్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే బీర్లఐలయ్యకు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతాన్ని కృషి చేస్తానన్నారు.పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, వర్కింగ్



ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ కట్టగుముల సాగర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, సీనియర్ నాయకులు గంధమల్ల.అశోక్, ఎంపీటీసీ ఆరే.ప్రశాంత్‌గౌడ్,నీలం పద్మావెంకటస్వామి, ఎండీ జైనుద్దీన్,ఎగ్గిడి యాదగిరి, ఎగ్గిడి శ్రీశైలం,ఎమ్మెస్ విజయ్‌కుమార్, మల్లెల శ్రీకాంత్, వల్లపుఉప్పలయ్య, పార్టీ అనుబంధ సంఘం నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలి: ఎస్సై



నవతెలంగాణ-పెన్‌పహాడ్

యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, సైబర్ నేరాలపై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని అనాజీపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ పెరిక రవీందర్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ షేక్ సలీం, అమర్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ బాలకృష్ణ, శ్రీనివాస్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

గ్రీన్‌గ్రోవ్‌లో జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో గురువారం జాతీయ క్రీడాదినోత్సవం, తెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తికి అంజలి ఘటించారు. అనంతరం పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసికవికాసానికి క్రీడలు ఎంతో దోహదపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు అనిల్, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి ప్రజావాణికి అనూహ్య స్పందన

- రోజురోజుకు పెరుగుతున్న ప్రజావాణి ఫిర్యాదుదారులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రోజురోజుకు ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తున్నది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి నల్గొండ జిల్లాకు వచ్చిన ప్రతిసారి తన క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించి అప్పటికప్పుడే వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతంగా నిర్వహించడం, మంత్రి స్వయంగా వ్యక్తిగత సమస్యలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా, అవసరమైన చేయూతనందిస్తూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. ఎన్నికల అనంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం అత్యంత ఆదరణ పొందుతున్నది. ప్రజావాణి కొచ్చే లబ్దిదారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ప్రత్యేకించి ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి స్వయంగా ప్రతి ఫిర్యాదును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాక ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి ఆర్థిక సహాయం కోరగా తక్షణమే సహాయాన్ని అందిస్తున్నారు. దీంతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేదలకు, సహాయం అవసరమైన వారికి, సంస్థలకు పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికై వచ్చే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులతో మంత్రి వెంటనే మాట్లాడి వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. ప్రత్యేకించి తమతోపాటు, ముఖ్యమైన అధికారులను రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాన్స్కో, డిఆర్డిఓ వంటి అధికారులు ప్రజావాణి కి హాజరై అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి ప్రజావాణి కార్యక్రమం లో సమస్యలను పరిష్కారం వేగవంతం చేస్తుండడాన్ని గమనించిన నల్గొండ జిల్లా ప్రజలు వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చే సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. ఎంతోమంది పేద విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ సీట్లిప్పించడం, వారికి ఫీజులు చెల్లించడం, ఇంజనీరింగ్ తో పాటు, తక్షణం ఉపాధి కావాలని వచ్చే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఏదైనా సంస్థ ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కృషి చేయడం, మహిళలకు కుట్టు మిషన్లు, స్వయం ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు వంటివి మంత్రి ఇప్పటివరకు ఎన్నో చేపట్టడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి వెంటనే మున్సిపల్ పార్కులో ప్రజావాణికి వెళ్లి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. గురువారం నాటి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తండోపతండాలుగా వచ్చి వారి ఫిర్యాదులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా వ్యక్తిగత సమస్యలు తీర్చాలని పలువురు ప్రజలు కోరడమే కాకుండా, ఆర్థిక సహాయం అందించాలని, ఆరోగ్య విషయమై సహాయం చేయాలని, భూముల సమస్యలు, ఉద్యోగులు వారికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను సమర్పించారు.

నాలుగు వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించాలని మంత్రి కి ఫోన్...

ఈ సందర్భంగా జిల్లాకు యూరియా అవసరం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ మంత్రి దృష్టికి తీసుకురాగా, జిల్లాకు తక్షణమే నాలుగు వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆర్ అండ్ బి రాష్ట్ర అధికారులతో మంత్రి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి రహదారులకు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా రావాల్సిన 165 కోట్లను తక్షణమే మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు తమకు బిఎల్ఓ విధుల నుండి తప్పించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఆర్డీవో రవి, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఈ బాలరాజు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి తో పాటు, ఇతర అధికారులు, డిఎస్పి శివరాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని మాంగల్య ఫంక్షన్ హాల్ లో డివిజన్ స్థాయి పోలీసులు ఏర్పాటు చేసినటువంటి మిషన్ పరివర్తన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమాజంలో యువత గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని గంజాయి సేవించి పోలీసులకు పట్టుబడినటువంటి 50 మంది యువకులకు పునర్వవిస్తకరణ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల సమక్షంలో యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిసారిగా గంజాయి సేవించి పట్టుబడినటువంటి యువకులను పునర్వ్యవస్థీకరణలో కౌన్సెలింగ్ ఇచ్చామని ఎవరైనా రెండోసారి గంజాయి సేవించి పట్టుబడితే వారికి ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచామని అన్నారు. ఇకనుంచి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ మాదిరిగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఎవరైనా గంజాయి సేవించినట్లు పట్టుపడితే వారికి జైలు శిక్ష తప్పదు హెచ్చరించారు. ఒకసారి యువకులపై కేసు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలకు అనర్హులు అవతారని ప్రతి ఒక్కరు కూడా గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు గంజాయి, డ్రగ్స్ పైన దృష్టి పెట్టాలని సమాజంలో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయించిన సేవించిన 100 ద్వారా తమకు సమాచారం అందించాలని లేదా క్రింది నెంబర్ 8712670266కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తి, మరియు డివిజన్ పరిధిలోని పలువురు సిఐలు ,ఎస్సైలు, మానసిక వైద్య నిపుణులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సొరంగం పూర్తి చేయడం నా బాధ్యత

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేయడం తన బాధ్యత అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం ఆయన కనగల్ మండలం చినమాదారం గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్డు, డ్రైన్ లు నిర్మిస్తామని, 100 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు వేయిస్తానని చెప్పారు. చిన్న మాదారం మీదుగా కనగల్ వరకురూ. 15 కోట్లతో డబుల్ రోడ్డుకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామన్నారు. ప్రధాన రహదారి కలిసే వరకు మరో 15 కోట్లతో ఈ రోడ్డు విస్తరణ చేపడతామని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేసేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2200 కోట్లు మంజూరు చేసిందని, సొరంగం తవ్వే మిషన్ మరమ్మతు కారణంగా ఆగిపోగా, అమెరికా నుండి విడిభాగాలు తెప్పించి పనులను ప్రారంభిస్తున్నామని, రెండేళ్లలో ఈ సొరంగం పనులు పూర్తవుతాయని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ ద్వారా చెరువులను నింపుతున్నామన్నారు. ఇల్లు లేని వారందరికీ గ్రామానికి 50 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నామని తెలిఆపరు. రుణమాఫీ లో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు.

పాఠశాల తనిఖీ

అంతకుముందు మంత్రి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నమాధారం ఉన్నత పాఠశాలలో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో భవనానికి కలర్, వేయించడంతోపాటు, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, బాత్రూం అన్నింటిని మరమ్మతుచేయిస్తామన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఆర్థిక సాయం ఇస్తామని తెలపడమే కాకుండా తక్షణమే ఈ పనులు చేపట్టేందుకు మంత్రి 50 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. తోరగల్ నుండి చిన్నమాదారం వరకు రూ.10 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణాన్ని మొదలు పెట్టామని ,చిన్నమాదారం పాఠశాల రూపురేఖలు మార్చేలా కృషి చేస్తానని తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఈ బాలరాజు, డి ఈ వెంకటేష్,మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి,ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ బోయిని లింగయ్య,కొండగడుపుల యాకయ్య,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,దాయం విక్రమ్ రెడ్డి,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పానుగంటి సుమతీదేవి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య,మాజీ సర్పంచులు అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, నాగయ్య,తునికి సాయిలు,సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్,చింతకుంట్ల వెంకన్న,దాసరి శ్రీను, మూరగుండ్ల వీరయ్య,పులు గుజ్జ నరసయ్య భాషబోయిన వెంకన్న,ఉప్పుల రాంబాబు యాదవ్, ఎనగందుల మల్లేష్ నేత పాల్గొన్నారు.

కాసాని ఈశ్వర్ యువతకు ఆదర్శం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి కాసాని ఈశ్వర్ ఆశయాలను సాధించాలని యువతకు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఈశ్వర్ 14వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఉన్న స్తూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి యువజన సమస్యలపై పోరాడుతున్న ఈశ్వర్‌ను కాంగ్రెస్ గుండాలు 2010లో అతి కిరాతకంగా అంత మొ ందించారన్నారు. ఈశ్వర్‌ని భౌతికంగా దూరం చేశారు, తప్ప అతని ఆశయాలను దూరం చేయలేరని అన్నారు. ఈశ్వర్ జీవితం విద్యార్థి యువతకు ఆదర్శం అని తెలిపారు. ప్రతి సంవత్సరం తిప్పర్తి మండల విద్యార్థులు, యువకులు ఈ రోజున కాసాని ఈశ్వర్ ను తలచుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ తల్లిదండ్రులు కాసాని సత్తయ్య, మంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, మండల కార్యదర్శి పోకల శశిధర్, వంటేపాక కీరణ్, మహేష్, అశోక్ రెడ్డి, పరశురాము, రాము, క్రిష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భాష భావవ్యక్తీకరణకు ఉపయోగపడే సాధనం



నవతెలంగాణ-దేవరకొండ

భాష భావవ్యక్తీకరణ కు ఉపయోగపడే సాధనమని ,తెలుగు భాష ఉనికిని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. గురువారం స్థానిక ఎం కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో తెలుగు విభాగం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసాన్ని, శారీరకదారుడ్యాని పెం పొందిస్తాయని చదువుతోపాటు ఆటలు కూడా ఆడాలని పేర్కొన్నారు. పరభాషను నేర్చుకుంటూనే మన మాతృభాషను గౌరవించి, కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పృథు, ఎన్సిసి కోఆర్డినేటర్ జి. కోటయ్య, ఆంగ్ల విభాగాధిపతి యం ప్రభాకర్ అధ్యాపకులు ఏ. శ్రీను, ఏ .యాదయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాల్వ పై ఉన్న మోటార్లను తొలగించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-వలిగొండ

ధర్మారెడ్డిపల్లి, పిలాయపల్లి కాలువల వెంట రైతులు వేసిన మోటార్లు, విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసం హరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడారు. వలిగొండ మండలపరిధిలోని సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, పొద్దుటూర్, ఎదుళ్ల గూడం గ్రామాలకు చెందిన చిన్న, సన్నకారు, పేద రైతులు ధర్మారెడ్డి పల్లి కాలువ ద్వారా ప్రభుత్వం నుండి విద్యుత్ అనుమతులు పొంది మోటార్లను బిగించి వ్యవసాయం చేసుకోవడం జరుగుతుందన్నారు.ఇటీవల ఈ విషయంపై తెలంగాణ హైకోర్టు జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారికి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌కు ధర్మారెడ్డిపల్లి, పిలాయపల్లి కాలువల వెంట ఉండబడిన మోటార్లను,విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఉత్తర్వులు జారీచేయడం సరికాదన్నారు.తద్వారా జీవనాన్ని పొందుతున్న అనేకమంది పేద,చిన్న సన్నకారు రైతుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కోర్టు ఇచ్చిన ఆదేశాలవల్ల అనేకమంది రైతులు తమ ఉపాధిని కోల్పోయి తమ కుటుంబాలతో రోడ్డున పడే అవకాశాలు కల్పించడమేనన్నారు.పొట్ట దశలో ఉన్న వరిపంట పూర్తిగా దెబ్బతిని ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కవిడే సురేష్, నాయకులు గూడూరు చిన్న బుచ్చిరెడ్డి, తూర్పునూరి శంకరయ్య, మంగ బాలయ్య,గుండు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చండూరు

ఇటీవలఆత్మహత్య చేసుకున్న పులిపాటి అంజయ్య కుటుంబానికి నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం తరపునుంచి గురువారం జిల్లా అధ్యక్షులు పొట్ట బత్తిని సత్యనారాయణ రూ. 10,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి ఎవరు అధైర్యపడవద్దని సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, అవసరమైతే పోరాటం చేయాలి గాని ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంజి రామలింగం, కార్యదర్శి మిర్యాల వెంకటేశం, వనం శేఖర్, చండూరు పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న ,అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, మాజీ ఎంపీటీసీ బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశం, పద్మశాలి ప్రధాన కార్యదర్శి గంజి శ్రీను, చిట్టిపోలు వెంకటేశం, రుద్ర యాదగిరి, కోమటి ఓంకారం, రాపోలు సత్తయ్య పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మేజర్ ధ్యాన్ చందు గారి జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ లతీఫ్ ధ్యాన చంద్ చిత్రపటానికి పూలమాల వేశారు అనంతరం ఫిజికల్ డైరెక్టర్ మర్ల జనార్ధన్‌రెడ్డితో కలిసి ప్రధానోపాధ్యాయుడు ధ్యాన చంద్ జీవిత చరిత్ర క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు జయప్రద శ్రీజ శైలజ బాల సాయి లక్ష్మి మాధవి కమలమ్మ కరుణ జానీ బేగం విజయలక్ష్మి గ్రేస్ మేరీ రజిత షబానా విజయలక్ష్మిని పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-మునగాల

కలకోవ గ్రామ మాజీ ఎంపీటీసీ గన్నా భవానీ నర్సింహారావులు బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి గురువారం ఎమ్ఉమెల్యే ఉ త్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పద్మావతి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఎంపీపీ ఎలకా నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాప య్య, మాజీ సర్పంచ్ సంపేట రవి మండల పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్, పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు, కునుకుంట్ల సైదులు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి,అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న,సామ నర్సిరెడ్డి,ఏఐకేఎంఎస్ నాయకులు దేగల వెంకటకృష్ణ,కొండేటి సంజీవరెడ్డి, బత్తిని ఎల్లయ్య, రవి గోపాల్, పాల్గొన్నారు

మఠంపల్లి తీగల చెరువుకు నీరు

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని తీగల చెరువుకు సాగర్ కాల్వ ద్వారా గురువారం నీటిని విడుదల చేసి చెరువును నింపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ తీసుకున్నారు.దీంతో భూగర్భ జలాలు పెరిగి గ్రామప్రజల దాహార్తి తీర్చటానికి,రైతుల పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి,కర్నె వెంకటేశ్వర్లు, తవిడబోయిన నాగేశ్వరావు,బాషం వీరబాబు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

సీపీఎస్ విధానం రద్దుకు కృషి చేస్తా

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సీపీఎస్‌రద్దు అంశం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని,ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం నల్గొండ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్,బదిలీలు, పండిట్ పిఈటీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించామని, సీపీఎస్ విధానం రద్దుకు కృషి చేస్తానన్నారు. అనంతరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామని ఇటీవల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాజస్థాన్,ఛత్తీస్గఢ్,జార్ఖండ్ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేశారని అదే తరహాలో రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు..ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్, యాదగిరి, చల్లా సైదయ్య,శ్రీను, రవికుమార్, అశోక్,క్రిష్ణ, చక్రపాణి, ఎస్ శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి ఉపాధి కల్పించిన కేపఎన్‌ఏకు అభినందనలు

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో గౌడ కల్లుగీత కార్మిక కుటుంబాలలోని అట్టడుగు స్థాయిలో ఉన్న చింద్రమైన కుటుంబాలకు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో నష్టపోయిన జీవితాలకు తమ వంతు పాత్రగా సహకారం అందించి ఆర్థిక భరోసా కల్పిస్తు ఉపాధి అవకాశాలను చూపిస్తున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారికి కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అభినందనలు తెలియజేశారు. గురువారం భువనగిరి మండలం ముస్త్యలపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టల షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భువనగిరి మండలం ముస్త్యలపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గీత కార్మికుడు ఈరగాని శ్యామ్ గౌడ్ఇటీవల వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు మోకుజారి తాటిచెట్టు పై నుండి క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అతనికి భార్య ఈరగాని మమత ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారికి ఎలాంటి ఆస్తులు లేకపోవడంతో పిల్లల పోషణ భారంగా ఉన్న పరిస్థితుల ఉండడంతో తాను కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ బాధ్యులు నాతి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక వాలంటీర్ నాతి గణేష్‌గౌడ్‌లను సంప్రదించినట్లు తెలిపారు.వెంటనే వారు ఆమెకు ఉపాధి అవకాశం కోసం రూ.30 వేల బట్టల షాప్‌కు కావాల్సిన వస్త్రాలను ఇప్పించారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం భువనగిరి మండల అధ్యక్షులు పాండాల మైసయ్య, జిల్లా నాయకులు రంగ కొండల్, ముస్తాలపల్లి గ్రామపెద్దలు గౌడ నాయకులు ఈరగాని నర్సింహ, గంధమల్ల వెంకటేష్, గంధమల శ్రీనివాస్, గంధమల్ల భాస్కర్, వడ్డేమాన్ రాములు, మొటికెల జాంగిర్, వెంకటేష్, పచ్చిమట్ల యాదగిరి, నరేశ్, హేమలత, మంజుల, వడ్డే ఆగమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

గట్టుప్పల మండల కేంద్రంలోసంతకాల సేకరణ



నవతెలంగాణ-చండూర్

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ని ఆమోదించి తగిన నిధులు కేటాయించాలని కోరుతూ అదేవిధంగా పర్యావరణ అనుమతులు ఇచ్చి మునుగోడు నియోజకవర్గంలో ఉన్నటువంటి చర్లగూడెం, శివన్నగూడెం ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ తేదీ సెప్టెంబర్ 2, రోజున నల్గొండ జిల్లా కలెక్టర్‌కి సంతకాలతో కూడిన మెమోరాండం ఇవ్వనున్నట్లు, సీపీఐ(ఎం) పిలుపు మేరకు ప్రాజెక్టులు పూర్తయ్యేంతవరకు దశలవారి ఉద్యమాలు ఉంటాయని సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ తెలిపారు. ఈ సంతకాల కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఖమ్మం రాములు సీపీఐ(ఎం) నాయకులు రైతు సంఘం నాయకులు కర్నాటి వెంకటేశం కిన్నెరభిక్షమయ్య పెదగాని నరసింహ కర్నాటి యాదయ్య చెన్నయ్య వెంకటేశం నరసింహ రాములు మారయ్య పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్ చేసుకోవాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలో ఉన్న ఇండ్లు, ప్లాట్ల యజమానులు, రైతులు తమ భూములకు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి మండల ఇన్‌చార్జి తహసీల్దార్ జాన్ మహ్మద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్లు, ఇండ్ల స్థలాలు క్రమబద్ధీకరణ కోసం, ఇంటి నిర్మాణం కోసం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే తిరుమలగిరి మున్సిపల్ పరిధితో పాటు మండల పరిధిలో వాగుల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలను చేపడితే అట్టి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ రవాణాలపై తమకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో కొంతమంది రేషన్ బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఇప్పటికైనా అట్టి వ్యాపారుల సమాచారాన్ని తమకు అందించాలని ఆయన కోరారు.

గ్రీన్ గ్రోవ్‌లో జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా దేశవ్యాప్తంగా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ సీనియర్ క్రీడాకారులు గంగపురం రాము, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | ఆగస్టు30, 2024 | www.navatelangana.com

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో సోమచందర్‌రెడ్డి తనిఖీ నిర్వహించారు. గురువారం మండలంలోని కందుల వారి గూడెం ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ నిర్వహించి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. జరుగుతున్న పారిశుద్ధ పనులు, శానిటేషన్ మరియు ఫాగింగ్ పనులను పరిశీలించి కార్యదర్శికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తునికిపాటి శివకృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఆశా వర్కర్ అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్‌లో గోదాసు పృథ్వీరాజ్

నవతెలంగాణ-రామన్నపేట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయార గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామన్నపేట పట్టణకేంద్రానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదాసు పృథ్వీరాజ్‌ను శాలువాలు, బొకెలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు డాక్టర్ సల్ల సౌజన్య, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ ఒంగోలు వెంకన్న, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ జాబితా మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

- నేడు ఆర్డీవోలు డివిజన్ స్థాయిలో ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలి
- ఫిబ్రవరి 9 నుండి ఈ నెల 20 వరకు వచ్చిన అన్ని అభ్యంతరాలు, క్లైంట్స్‌ను పరిష్కరించాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు జాబితాకు సంబంధించి మ్యాపింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు మ్యాపింగ్ తదితర అంశాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ను నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. అలాగే ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని వారంలోపు పూర్తి చేయడంతో పాటు, ఆర్డీవోలు వెంటనే ఎంపీడీవోలతో సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా మ్యాపింగ్, మర్జింగ్‌లపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. వచ్చేనెల 10 నాటికి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా పూర్తిచేయాలని, ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపుకు ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. ఓటర్ జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు జిల్లాలో 37 శాతం పూర్తయిందని, తక్కినది సైతం త్వరగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఓటరు జాబితా మెర్జింగ్ లపై ఈనెల 30న ఆర్డీవోలు డివిజన్ స్థాయిలో ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. ఫిబ్రవరి 9 నుండి ఈ నెల 20 వరకు వచ్చిన అన్ని అభ్యంతరాలు, క్లైంట్స్ ను పరిష్కరించాలని ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించే నాటికి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని, ఓటరు జాబితా మ్యాపింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే నెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటరు జాబితా తయారీ, ప్రచురణలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వచ్చే నెల 10లోగా నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, అప్పటివరకు ఎంపీడీవోలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏమైనా మార్పు,చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించండి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

వక్ఫ్‌బోర్డు అధికారాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సవరణ బిల్లును తీసుకొస్తుందని, దీనిని అన్ని తరగతుల ప్రజలు వ్యతిరేకించాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని షాదీఖానాలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే మూడవ అతి పెద్ద స్థిరాస్థి గల సంస్థగా ఉన్న వక్ఫ్ బోర్డును పాలకులు నిర్వీర్యం చేశారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా తీసుకువచ్చిన 44 సవరణలు సంబంధిత వర్గాలతోగాని, మేధావులతోగాని సంప్రదించకుండా ఏకపక్షంగా పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రధాన రాజకీయ పక్షాలన్ని ఈ బిల్లును వ్యతిరేకించడం వల్ల కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి అప్పజెప్పిందన్నారు. పేద మైనార్టీ వర్గాల సామాజిక అభివృద్ధి కోసం ఉపయోగించాల్సిన ఆస్తులను కబ్జాకోరులకు అప్పజెప్పడం కోసమైతే దేశంలో లక్షల ఎకరాలకుపైగా ఆస్తులు కలిగిన వక్ఫ్ బోర్డును పరిష్కరించకుండా చట్టాన్ని సవరణ చేస్తూ గందరగోళాన్ని సృష్టిస్తుందన్నారు. లౌకిక భారతదేశంలో ఒక సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని బీజేపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆవాజ్ రాష్ట్ర, జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ నాయకులు ఎమ్‌డి.పాషా, ఎమ్‌డి.గౌస్, ఎమ్‌డి.లతీఫ్, రఫీ, ఖలీల్, సర్వర్, లతీఫ్‌ఖాన్, బడేసాబ్, రహీమ్ షరీఫ్, ఫయాజ్‌ఖాన్, ఎస్‌డి.సులేమాన్, జాఫర్‌ఖాన్, హాజీబాబా, ఎమ్‌డి.పాషా పాల్గొన్నారు.



భువనగిరిలో ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఆపాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఆలేరు, జనగామ , జిల్లా కేంద్రమైన భువనగిరి స్టేషన్‌లో అదనపు హాల్టింగులు ఫ్రీక్వెన్సీని పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు నం: 12764 పద్మావతి ఎక్స్‌ప్రెస్ జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఆగాలని, ఈ రైలును అందుకోవడానికి చాలా మంది ప్రజలు ప్రయాణికులు 70 కి.మీ ప్రయాణించాల్సి వస్తుందనారు. మచిలీపట్నం నుండి బీదర్ రైలు నంబరు 12749 ఆగదు (మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్) భువనగిరి, ఆలేరు, జనగామ స్టేషన్‌లలో ఆగడం లేదనీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాకతీయ ట్రైన్ భువనగిరిస్టేషన్ ఉదయం 8 గంటలకు చేరుకోవడానికి పాత సమయం కావాలన్నారు. ప్రస్తుతం 3 స్టేషన్లకు (జనగామ, ఆలేరు, భువనగిరి) ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య వస్తుందన్నారు. ఈ మూడు స్టేషన్లకు ఉదయం 7-8 గంటలకు రావాలనీ , రైలు నం: 67264 సికింద్రాబాద్ నుండి వరంగల్ వరకు పుష్పుల్ రైలు ప్రయాణికులకు మాత్రమే ఆధారమన్నారు. గతంలో 4 టైమ్స్ ఫ్రీక్వెన్సీని ఉపయోగించేదని, ఇప్పుడు అది ఉదయం, సాయంత్రం ఒకసారి డౌన్ వార్డులో మాత్రమే ఉండేదన్నారు. మొత్తంమీద ఈ పట్టణాలకు 60 నుండి 100 కి.మీ దూరం తరచుగా రైళ్లను అందించడం సహాయపడుతుందనారు. విద్యార్థి/ఉద్యోగులకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం మెట్రో/ఎంఎంటీఎస్ సౌకర్యాలు కూడా లేవు మరియు ఏదైనా జోక్యం చేసుకుంటే హైదరాబాద్ నగరంలో గృహాలు కొనుగోలు చేయలేని దిగువ మధ్యతరగతి కుటుంబాలకు మరింత ఉపాధి అవకాశాలు మరియు విద్య లభిస్తుంది. ఈ విషయంలో నేను పైన పేర్కొన్న రైళ్లకు అదనపు హాల్టింగ్ మరియు ఫ్రీక్వెన్సీని పెంచాలని అభ్యర్థిస్తున్నట్టు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ , రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఉన్నారు.



సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ ,విద్యారంగ పరిరక్షణకోసం ఎస్‌ఎఫ్‌ఐ పోరు యాత్ర

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-చండూరు

సెప్టెంబర్ 2నుంచి 6వరకు జరిగే ఎస్ఎఫ్ఐ మోటర్ సైకిల్ యాత్ర ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మునుగోడు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చండూరు డాన్ బోస్కో జూనియర్ కళాశాల లో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి 6 వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో కస్తూరి పాఠశాల గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆదర్శ పాఠశాల లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర నిర్వహిస్తుందన్నారు. ఈ పోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చండూరు లో ప్రారంభమై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్టబోయే మోటార్ సైకిల్ యాత్ర లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలో వున్నా 8250కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వున్న ఏకైక యూనివర్సిటీ మహాత్మా గాంధీ యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని యాత్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు డివిజన్ నాయకులు సన్నీ నవదీప్, అభిలాష్ ,సుధాకర్, కార్తీక్,వేణు పవన్ మణి పాల్గొన్నారు.



విద్యార్థులను చక్కని పౌరులుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-మోతె

విద్యార్థులను చక్కని పౌరులుగా తీర్చిదిద్దాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మవతి అన్నారు గురువారం మండల పరిధిలోని సిరికొండ జెడ్పి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు స్థానిక నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటేషన్ పై జెడ్ఓ ఆగ్రహం

- బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామంలో కొనసాగుతున్న కట్టంగూర్ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను గురువారం జోనల్ అధికారి విద్యా వాణి ఆకస్మికంగా తనిఖీ చేసి శానిటేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్ ఓ స్కూల్ అండ్ హాస్టల్ పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు హాస్టల్ విద్యార్థులకు సంబంధించి కళాశాల & స్కూల్ విద్యార్థినిలకు టాయిలెట్లకు సంబంధించి శుభ్రంగా లేవని శానిటేషన్ విషయంలో కాంట్రాక్టర్ కొండల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగిస్తే తక్షణమే ఈ భవనాన్ని మార్చి వీలైనంత త్వరగా వేరే భవనంలోకి మారుస్తాం అని హెచ్చరించారు. ఇలాంటి అరాకొర వసతులు ఉన్న భవనంలో 600 మంది పిల్లల జీవితాలను ఉంచలేమని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ తనిఖీలో కళాశాల స్కూల్ ప్రిన్సిపల్ శమంతకమణి , వైస్ ప్రిన్సిపల్ సజియా,కృష్ణ వేణి, పేరెంట్ కమిటీ చైర్మన్ కోక చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొమ్ము యాదగిరి సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు గురువారంఆంగ్ల ఉపాధ్యాయులు కొనకంచి వీర రాఘవులు తన సొంతడబ్బులతో బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అంబటి వీరనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు వీర రాఘవులు బహుమతులు అందజేయడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.రామ్ సింగ్, ఎండి ఫిరోజ్, ఏ శ్రీనివాస్, కే.ఎల్లమ్మ ,రజిని, లక్ష్మనాయక్, పాఠశాల పిడి వెంకటయ్య డ్రాయింగ్ ఉపాధ్యాయులు అంజయ్య, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు రఘూన్సీ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- నలుగురికి గాయాలు

నవతెలంగాణ-కేతపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన కేతపల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదులోని మియాపూర్‌కు చెందిన సొంటి కృష్ణ సంతోష్ వయస్సు 34 అనే వ్యక్తి అతని ఫ్యామిలీతో పాటుగా విజయవాడలోని తన మేనత్త అంత్యక్రియలకు హాజరవ్వడానికి తన తండ్రి దుర్గ మల్లేష్ ప్రసాద్ వయస్సు74, తల్లి శివనాగ మల్లేశ్వరి వయస్సు 63 మరియు మేనత్తలు పామర్తి పార్వతి వయస్సు 61 సంవత్సరాలు మరియు గుడిపల్లి అలివేలమ్మ వయస్సు 72 సంవత్సరాలు అందరూ కలిసి వారి కారు నెంబర్ టీఎస్ 07 టిఎస్ 07 జిఎక్స్ 2555 కారులో ప్రయాణిస్తుండగా వారు ఉదయం 3.20 గంటలకు హైదరాబాదులోని మియాపూర్ నుండి బయలుదేరి మార్గం మధ్యలో ఉదయం 6.30 గంటల ప్రాంతంలో కేతేపల్లి డి- పాల్ స్కూల్ దగ్గరకు వచ్చేసరికి కారు నడుపుతున్న సొంటి కృష్ణ నిద్రమత్తులోకి జారుకోవడం వలన కారు డివైడర్ను గుద్దుకొని అందులో ఉన్న ఐదుగురికి బలమైన గాయా లయ్యాయి. అందులో ప్రయాణించే సొంటి నాగమల్లేశ్వరి వయస్సు 63 సంవత్సరాలు అక్కడికక్కడే మరణించింది. మిగతా వారిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ కు తరలించారు. ఇట్టి విషయంపై కారు నడుపుతున్న సొంటి కృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేతేపల్లి ఎస్సై శివతేజ చెప్పారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎన్‌సీవీబీడీసీ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అమర్‌సింగ్‌నాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలే వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఎన్‌సీవీబీడీసీ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తో కలిసి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కావని, వైరల్ ఫీవర్ లు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. జర బాధితుల నుండి వివరాలను సేకరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రస్తుతం డెంగ్యూ కేసులు తక్కువగా ఉండి, చికెన్ గున్యా కేసులు ఎక్కువగా వస్తున్నట్లు ప్రైవేట్ ఆసుపత్రి డా.డిఎస్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వారు ఎలిసా టెస్ట్ చేసిన తర్వాతనే డెంగ్యూ ను నిర్ధారించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమములో ఉప జిల్లా వైద్యాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలి

- ఎమ్మెల్యే నలామాద పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడవారిని కఠినంగా శిక్షించాలి అని ఎమ్మెల్యే నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో మహిళల కు భద్రత కల్పించడం లో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్‌ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిర్యాదు చేయడానికి 8712686056కు ఫోన్ చేయవచ్చు అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిస్పల్ చైర్పర్సన్, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సీఐ లు రజితా రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సై లు ఉన్నారు.



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మునగాల


పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం రేపాల గ్రామంలో పారిశుధ్యాన్ని పరిశీలించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందు వలన సీజనల్ వ్యా ధుల ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా నీటి నిల్వల ను లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరిక ట్టి జ్వరాల బారిన పడిన వారికి వైద్య సిబ్బంది అవగాహన కల్పిం చాలన్నారు. మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడువాయి గ్రామంలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులను, జ్వర పీడి తులను, వీధుల్లోని పారిశుద్ధాన్ని పరిశీలించారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతిలాల్, సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాలసురేందర్, రాజు, జ్వరపీడితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నివారణ డివిజన్ అధికారి సముద్రాల సు రేందర్, పల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి, ఎంపీఓ దారా శ్రీనివాస్, లింగం రామకృష్ణ ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి పాల్గొన్నారు.



1న ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సు

నవతెలంగాణ-సూర్యాపేట

సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో జరగనున్న ట్రాన్స్ పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సును విజయవంతం చెయ్యాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యం. రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో యస్. యాదగిరి అధ్యక్షతన జరిగిన యూనియన్ కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో అయన మాట్లాడారు. లారీ, ఆటో, ట్రాకర్, గూడ్స్,ట్యాంకర్ వంటి వాహనాలపై డ్రైవర్స్ గా వేలాది మంది పని చేస్తూన్నారని వారికి ఎలాంటి భద్రత లేదని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగిన సమయాల్లో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకోని వచ్చిన చట్టాలు కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అలాంటి చట్టాలకు వ్యతిరేఖంగా ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు బి. డేవిడ్, కిషోర్ కుమార్, వెంకన్న, నరసింహరావు,ఆనంద్, సత్యం, పరుశరామ్, లింగయ్య, సతీష్ పాల్గొన్నారు.



వికలాంగుల మండల మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న స్థానిక పాత వ్యవసాయ మార్కెట్‌లో జరిగే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల మండల మహాసభలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య వికలాంగులను కోరారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలో వికలాంగుల పేరుతో అనేక సంఘాలలో ఉన్నా సభ్యులందరూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘంలో కలవాలని ఆయన కోరారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న వికలాంగుల అందరూ ఈ మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపంగి నరసయ్య, సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రామారావు, సత్యం, శ్రీనుపాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు వేంకట రామమూర్తి జయంతి, తెలుగుభాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగువారందరికీ ప్రాతస్మరణీయుడని, భాషా సంస్కర్తగా, సవరభాష వ్యాకర్తగా భాషారంగంలో గిడుగు చేసిన కృషి అపారమైందన్నారు. అనంతరం స్థానిక విశ్రాంత తెలుగు పండితులు, కవి యానాల ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు హబీబ్ పాషా, నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహాచారి, శివశంకర్, శ్రీనివాస్, ఉపేందర్, నతీశ్, సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తిక్ పాల్గొన్నారు.



పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శిగా మహేశ్

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాలయం పురోహి తుడు బోగ మహేష్ పంతులు నియ మితులయ్యారు. ఈమేరకు ఆసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మహేష్ పంతులు ఆసంఘం రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించారు. తన నియామకానికి సహకరించిన పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షుడు గుజ్జం బొజ్జయ్యపంతులుతో పాటు ఆసంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఏర్పుల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహగౌడ్ గురువారం ఆయన దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సుర్కంటి సత్తిరెడ్డి, చిరగోని శ్రీశైలం, అంతటి అంజయ్యగౌడ్, చీమల వీరేశం, పగిళ్ల యాదయ్య, పబ్బు గిరిప్రసాద్, బైకాని నాగరాజు, మారగోని యాదయ్య, ఆరూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊర బోనాలు



నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ కేంద్రంలో గురువారం ఘనంగా ఊరబోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ, బొడ్రాయి, కోట మైసమ్మ దేవాలయ వద్ద మహిళలు డప్పు వాయిదాలతో, ఊరేగింపుతో ధూప దీప నైవేద్యంతో బోనాలు అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కౌన్సిలర్ కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్ గౌడ్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, భూతరాజు దేవయ్య, సంగెపు మల్లేష్, నాగిళ్ళ శంకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నరు.

మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం

స్థానిక ముత్యాలమ్మ దేవాలయం వద్ద మాజీ సర్పంచ్ కలిమికుండా పారిజాత జనార్ధన్ ఆధ్వర్యంలో భక్తులకు గురువారం బోనాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

తెలుగు భాష ఘనకీర్తి అజరామరమని మనం వికాస వేదిక అధ్యక్షులు, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవమును పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భాషలన్నిటిలో తెలుగు భాష మధురమైనదని పేర్కొన్నారు. సుసంపన్నమైన అలాంటి భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త,విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్,విశ్రాంత ఉపాధ్యాయులు నాగవెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

'అసత్య ప్రచారాలు మానుకోవాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుకున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు తెలిపారు. గురువారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రజా ప్రతినిధులు కవితను విమర్శించలేదని సాక్షాధారాలను బట్టి కోర్టులు తీర్పు తెలుపుతాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు చందు నాగేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా, నెమ్మాది దేవమని, పారా వెంకటేశ్వర్లు, మైలారపు శెట్టి భాస్కర్, కందరబోయిన పెద వేలాద్రి, పసుపులేటి నరసింహారావు, సుంకర నాగయ్య, లైటింగ్ ప్రసాద్, ముస్తఫా, చింతపండు నరసింహారావు, చందు, సత్యం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారని ఉపాధ్యాయులు నారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని నలువైపుల వ్యాపింప చేసిన వ్యక్తి హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ అని, తన యొక్క పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఏపిడి షేక్ ఉస్మాన్, పి. శ్రీను, కె. ఫాతిమా జ్యోతి, కె.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

1న ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ ను సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్ పోటీలు అండర్ 9, 11, 15 బాల, బాలికలకు స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పోటీలలో సెలక్షన్ అయిన వారిని హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీడీఓ

నవతెలంగాణ-మద్దిరాల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తూర్పు తండా ,తూర్పు తండ ఆవాస ప్రాంతమైన పీరియ తండాను పరిశీలించి వర్షాకాల ప్రభావంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, విష జ్వరాలు, సీజనల్గా వచ్చే వ్యాధుల నుండి రక్షించుకోవాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



గ్రామాల్లో సీజన్ వ్యాధులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కావున వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం ఎమ్మెల్యే తిరుమలగిరి వైపు వెళ్తుండగా రోడ్డు వెంబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. వైద్య అధికారులు సిబ్బంది రోజు విధుల్లోకి వస్తున్నారా లేరా ప్రజల్లోకి అందుబాటులో ఉండి వైద్య సేవ అందిస్తున్నారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులో సంతకం చేసి విధుల్లో లేకుండా ఎక్కడికి వెళ్లారని అడిగారు. వెంటనే ఆయన డిఎంహెచ్ఓకి ఫోన్ చేసి అసలు రోజువారీగా వస్తున్నారా సంతకాలు మాత్రమే చేస్తున్నారా రాని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారిని ఆరోగ్య పరిస్థితిని సరైన వైద్యం అందిస్తున్నారా లేదా అందుబాటులో మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేకుంటే విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవ ని హెచ్చరించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి కోర పెడతా అవిలయ్య బైరబోయిన మహారాజు వైద్య సిబ్బంది ఉన్నారు.

ఉనికి కోసమే ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు

- రాయపూడి వెంకట్ నారాయణ

నవతెలంగాణ-కోదాడటౌన్

నియోజకవర్గంలో తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు లోపు మూడు విడతలు పూర్తి చేసిందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూసి ఓర్వలేని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఎక్కడ రైతులు ఇక టిఆర్ఎస్ ను మర్చిపోతారు అనే ఉద్దేశంతో.. లేనిపోని లెక్కలు తోటి రైతులను అయోమయానికి గురి చేసేందుకు అడ్డదారులుతొక్కుతుందన్నారు. ఎమ్మెల్యే, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలు హాస్యస్పదంగా ఉందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి తన హయాంలో సాధించింది ఏమిటంటే మట్టిదందా, ఇసుక దందా ,గంజాయి దందా తప్ప తాను చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నీ హయాంలో ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో భయం భయంగా బతికారని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనులకు ఎప్పుడు అండగా ఉందని, కానీ నువ్వు గత ఎన్నికల్లో బహుజన వాదంతో గెలిచి నాటి బహుజన బిడ్డ మున్సిపల్ చైర్మన్ ను పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద అవమానపరిచి సంఘటన నియోజకవర్గం ప్రజలకు ఇంకా గుర్తే ఉందన్నారు. హైడ్రా చట్టం ముందు ప్రయోగించింది కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లం రాజు అనే విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా మల్లయ్య యాదవ్ తన పద్ధతిని మార్చుకొని నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందిస్తే బాగుంటుందన్నారు.

28 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని వెంకటరాం పురం గ్రామ శివారులోని కోళ్ల ఫారం పక్కన ఉన్న షెడ్డులో గురువారం తెల్లవారుజామున పోలీసు లు28 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు.ఎస్ ఐ ప్రవీణ్ కు మార్ తెలిపిన వివరాల ప్రకారం షెడ్డులో మూటలు కట్టి డంప్ చేసే క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు దాడులు చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 64 ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ బియ్యం ఉండగా వాటిని పట్టుబడి చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలి పారు,పీడీఎస్ బియ్యాన్ని మండ ల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన గుడిపూడి నగేష్, వివిధ గ్రామాలలో తక్కువ ధరకు కొను గోలు చేసి వేరొక ప్రాంతానికి తర లించి అధిక ధరలకు అమ్మి వ్యా పారం చేస్తున్నట్లు చెప్పారు.

'కాలయాపన కోసమే రుణమాఫీపై సర్వే'

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేయకుండా సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రెండు



లక్షల రుణమాఫీ కేవలం సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు, మిగతా సగం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా కేవలం సర్వే పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పూర్తి కావచ్చిందని వరి నాట్లు పూర్తి అయినా ఇప్పటికి చాలామంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని అన్నారు.అంతేకాక రైతు భరోసా నిధులు కూడా విడుదల కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయకపోవడంతో రైతులు వేసిన పంటలు నీరు లేక నిండిపోతున్నాయని అన్నారు.దీంతో చాలామంది రైతులు కాంగ్రెస్కు ఓటేసి మోసపోయామనే భావనలో ఉన్నారని అన్నారు.రైతు భరోసా రాకపోవడం వలన వ్యవసాయ పెట్టుబడికి వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చి పెట్టామని.తీరా చూస్తే సరిగా వర్షాలు పడక,కాలువల ద్వారా నీళ్ళొస్తాయని ఆశ పడితే ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల నీళ్లు రాక పొలాలు ఎండి పోతున్నాయన్నారు.ముఖ్యమంత్రి చెప్పిన పెన్షన్,గ్యాస్ సబ్సిడీ,మహిళలఆర్థిక సహాయం.. క్వింటాల్ కు 500బోనస్ ఇవ్వన్నీ నీటిమూటలైనాయని ప్రజలు సమయం కోసం ఎదిరి చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.

రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలో రుణమాఫీ కుటుంబ సభ్యులు నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి రజిని తెలిపారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 11 వరకు గ్రామాల వారిగా షెడ్యూల్ ఇవ్వడం జరిగినది అన్నారు. 28 చిమిర్యాల, 29 కాపుగల్లు, 30 గుడిబండ, 31 కోదాడ, 2 సెప్టెంబర్ తమ్మరబండ పాలెం, 3 తొగర్రాయి, 4 గణపవరం, 5 యర్రారం, 6 కొమరబండ, 9 కూచిపూడి, 10 రెడ్లకుంట, 11 దొరకుంట గ్రామాలకు వ్యవసాయ శాఖ అధికారులు కుటుంబ నిర్ధారణ కొరకు రానున్నారు. కావున రుణమాఫీ కుటుంబ నిర్ధారణ రైతులు, వారి కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండగలరని కోరారు.

జాతీయ స్పోర్ట్స్ డే ఉత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం అవంతిపురం శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లిజార్డ్ మేజర్ ధ్యాన్ చంద్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే. రమ కాంతారావు కేకును కట్ చేసి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు స్వీట్లు అందజేసి స్పోర్ట్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, జోజి, ఉపాధ్యాయులు ప్రకాష్, యాదగిరిరావు, విజయకుమార్, కే రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

జనాభాలో 56శాతంగా ఉన్న బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, మరి 56శాతంగా ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని, ఆయన ప్రశ్నించారు.ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, రావుల సత్యం ఊదర వెంకన్న ఉన్నారు.